సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం
20-8-2017

కుంగుతోంది కిడ్నీ

31 లక్షలు జిల్లా జనాభా

2.89 లక్షలు కిడ్నీ బాధితులు

900 (నెలకు) డయాలసిస్ కేసులు

(గణాంకాలు అధికారిక అంచనా)



నెల్లూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ బాధితులు

కిడ్నీ సమస్యలు కుంగదీస్తున్నాయి. ఒకటీ రెండు కాదు.. వారానికి మూడు చొప్పున నెలకు 12 సార్లు.. ఏడాదికి 144 సార్లు రక్తశుద్ధి (డయాలసిస్) చేయించుకోవాల్సిన దుస్థితి కలుగుతోంది. ప్రతిసారీ రక్తం తగ్గిపోవడం లేదా ఐరన్ లోపం ఏర్పడటం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దీనివల్ల ఏ పనీ చేయలేక జీవితాంతం మంచానికే పరిమితం కావాల్సి వస్తోంది. ఆందోళనకర విషయం ఏమిటంటే.. ఇలాంటి బాధితుల్లో చిన్నారులు సైతం అధికంగానే ఉంటున్నారు.

6లో



సూర్యుడి కన్నా ముందే లేస్తారు. టీ నీళ్లతో గొంతు తడుపుకుంటారు. వడివడి అడుగులతో పని ప్రదేశానికి చేరుకుంటారు. మరుక్షణమే కర్తవ్య దీక్షకు దిగుతారు. వీరు చేసే పనిలో చిన్నాపెద్దా .. తక్కువ, ఎక్కువ అనే తేడా లేదు. కుల, మతాల ప్రసక్తి లేదు. శ్రామి'కులమే' అనుకుంటారు. అంతా కలిసి చెమట చుక్కలు చిందిస్తారు. వచ్చిన ప్రతిఫలాన్ని సామ్యవాద పద్ధతిలో సమానంగా పంచుకుంటారు. బయటివారి జోక్యాన్ని సహించని సర్వ'సత్తా'క.. గణతంత్ర శ్రామిక రాజ్యాలు వారివి. నరాల బిగువు.. కరాల సత్తువతో విరామమెరుగక పరిశ్రమించే హమాలీల బతుకు చిత్రమిది.

శక్తిమాన్

8, 9లో

నగర పాలనలో అవినీతి జలగలు

- ఆదాయానికి గండికొడుతున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు
- పన్నుల విధింపులో చేతివాటం
- వైద్యుడి భవనానికి రూ.10 లక్షల వసూలు



సాక్షి ప్రతినిధి, నెల్లూరు : మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు అవినీతి జలగలుగా మారి నగరపాలక సంస్థ ఆదాయానికి గండికొడుతున్నారు. నెల నెలా లక్షలాది రూపాయల్ని దండుకుంటున్నారు. తిలా పాపం తలాపిడికెడు అన్నట్టుగా నగరపాలక రెవెన్యూ విభాగం ఉన్నతాధికారితోపాటు పాలకపక్ష నేతలకూ పంపకాలు చేస్తున్నారు. బదిలీ అయిన అధికారి లాగిన్‌తో అసెస్‌మెంట్లు జారీచేసి రూ.లక్షలు దండుకున్న వ్యవహారం వెలుగులోకి రావటంతో విచారణ చేపట్టారు. దీంతో భారీ అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. స్పందించిన కమిషనర్ ఢిల్లీరావు ఇందుకు బాధ్యులైన ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధం కాగా.. మేయర్ వర్గం రంగంలోకి దిగి అవినీతి అధికారులకు కొమ్ము కాస్తోంది. వ్యవహారం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో చర్యలకు సిద్ధమవుతున్నారు.

ఏళ్ల తరబడి అక్కడే తిష్ట

నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏళ్ల తరబడి తిష్ట వేశాడు. 2006 నుంచి ఎవరు అధికారంలోకి వచ్చినా వారి అండదండలతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాడు. 2006 నుంచి 2009 వరకు ఆనం సోదరుల అండతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా కొనసాగాడు. 2014 తర్వాత నగర మేయర్ అబ్దుల్ అజీజ్ అండదండలతో అదే స్థానంలో చేరాడు. నగరంలో ధనిక వర్గాలు నివసించే మాగుంట లేఅవుట్, ఇస్కాన్ సిటీ, బాలాజీ నగర్, పొగతోట, హరనాథపురం తదితర ప్రాంతాలకు అతడు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఖాళీ స్థలాలు, కొత్త భవనాలు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్లకు పన్నులు విధించడం ఇతడి ప్రధాన విధి. దీన్ని వ్యక్తిగత ఆదాయంగా మలచుకున్నాడు. కొన్ని నెలల క్రితం పొగతోట ప్రాంతంలో ఓ వైద్యుడు నిర్మించుకున్న భవనానికి సంబంధించి పన్ను విధింపు, ప్లాన్ అప్రూవల్ తదితర వ్యవహారాలను చక్కబెట్టేందుకు సదరు ఉద్యోగి రూ.10 లక్షలు వసూలు చేశాడు. ఇస్కాన్ సిటీలో ఖాళీ స్థలానికి రూ.5 లక్షల వరకు పన్ను విధించాల్సి ఉండగా.. యజమానితో బేరం కుదుర్చుకుని రూ.లక్షతో సరిపెట్టాడు. రూ.లక్ష జేబులో వేసుకున్నాడు. రాంజీ నగర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌కు పన్ను విధింపు, అసెస్‌మెంట్ నంబర్ల జారీకి రూ.3 లక్షలు డిమాండ్ చేసి రూ.లక్ష వసూలు చేశాడు. తనకున్న రాజకీయ పరపతితో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారులను భయపెట్టి పనులు చేయిస్తూ.. బయట రూ.లక్షల్లో వసూలు చేసి అధికారులకు రూ.వేలల్లో ఇస్తుంటాడు.

అసెస్‌మెంట్లతో బట్టబయలు

తాజాగా అడిషనల్ డిప్యూటీ కమిషనర్ అంజయ్య నెల్లూరు నగరపాలక సంస్థ నుంచి బదిలీ అయ్యారు. ఆయనే రెవెన్యూ సెక్షన్‌ను పర్యవేక్షించేవారు. బదిలీ అనంతరం ఆయన లాగిన్ అకౌంట్ నుంచి కొందరు ఆర్‌ఐలు అసెస్‌మెంట్లు జారీ చేశారు. దీనిపై కమిషనర్‌కు ఫిర్యాదులు రావడంతో విచారణకు ఆదేశించారు. దీంతో వాస్తవాలు వెలుగు చూశాయి. అంజయ్య లాగిన్ అకౌంట్ నలుగురు ఆర్‌ఐలు 71 అసెస్‌మెంట్లు జారీ చేసి లక్షల్లో సంపాదించారు. ఇందులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృపాకర్ 31 ఫైల్స్, చిన్నబాబు 6 ఫైల్స్, కృష్ణరాజు 17, శేఖర్‌బాబు 17 ఫైల్స్‌కు సంబంధించి అసెస్‌మెంట్లు జారీ చేసినట్టు కమిషనర్ ఢిల్లీరావు జరిపించిన విచారణలో తేలింది. ఈ క్రమంలో నలుగురిపైనా సస్పెన్షన్ వేటు వేసేందుకు రంగం సిద్ధం చేశారు.

మా వాళ్లే.. వదిలేయండి

అవినీతికి పాల్పడిన వారిపై చర్యలకు సిద్ధమైన నేపథ్యంలో నగర మేయర్ అబ్దుల్ అజీజ్, ఆయన సోదరుడు జలీల్ రంగంలోకి దిగి నలుగురు ఆర్‌ఐలను రక్షించే పనిలో పడ్డారు. కమిషనర్ ఢిల్లీరావుపై ఒత్తిళ్లు తెచ్చి సస్పెన్షన్లు లేకుండా యథాస్థానంలో కొనసాగించాలని కోరారు. ఇందుకోసం పలువురితో ఫోన్లు కూడా చేయించారు. వ్యవహారం మొత్తం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఆయన సీరియస్ అయినట్టు సమాచారం. దీంతో ఆర్‌ఐ కృపాకరరావు, చిన్నబాబులను కమిషనర్ బదిలీ చేశారు. మరో ఏడుగురు రెవెన్యూ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

రెండు నెలల్లో 8 బైక్‌ల చోరీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ బాలసుందరరావు

నిందితుణ్ణి అరెస్ట్ చేసిన పోలీసులు

నెల్లూరు సిటీ : పట్టుమని 20 ఏళ్ల లేవు ఆ యువకుడికి. మెకానిక్‌గా మంచి పేరు తెచ్చుకోవాల్సింది పోయి ఈజీ మనీకి అలవాటుపడి బైక్ చోరీలకు పాల్పడ్డాడు. రెండు నెలల్లో ఎనిమిది బైక్‌లు చోరీచేసి, చివరకు శనివారం పోలీసులకు పట్టుబడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలను నగర సీసీఎస్ డీఎస్పీ ఎం.బాలసుందరరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. విడవలూరు మండలం రామతీర్థం గ్రామానికి చెందిన పిచ్చయ్య కుమారుడు గౌరవరపు శివప్రసాద్(19) బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. సులువుగా సొమ్ము సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాల బాటపట్టాడు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన బైక్‌లను ఎంచుకుని క్షణాల్లో మాయం చేసేవాడు. ఇలా నగరంలోని ఎనిమిది ప్రాంతాల్లో బైక్‌లను రెండు నెలల్లో చోరీ చేశాడు. కొంత కాలంగా నిందితుడి కోసం సీసీఎస్, నాలుగో నగర పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టగా.. ఎట్టకేలకు పట్టుపడ్డాడు. విలేకరుల సమావేశంలో సీసీఎస్ సీఐ బాజీజాన్‌సైదా, నాలుగో నగర సీఐ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఏఎస్సై రమేష్, హెడ్‌కానిస్టేబుల్ సురేష్‌కుమార్, ఎస్కే రషీద్, కానిస్టేబుల్స్‌కు డీఎస్పీ అభినందనలు తెలిపారు.

బెట్టింగ్ రాయుళ్లను ఏరుతున్నారు!


గూడూరు: క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లతో ఇన్‌చార్జ్ డీఎస్పీ రాఘవరెడ్డి, సీఐలు

- జిల్లాలో 80 మంది అరెస్టు
- గూడూరులో టీడీపీ నేత దారపనేని బ్రహ్మనాయుడి అరెస్టు
- ఫలించని అధికార పార్టీనేతల ప్రయత్నాలు
- బ్రహ్మనాయుడు సహా నలుగురిపై నాన్‌బెయిలబుల్ కేసులు
- పొదలకూరులో రూ.1.73 లక్షల స్వాధీనం

క్రికెట్ బెట్టింగ్ రాయళ్ల ఏరివేత కొనసాగుతోంది. జిల్లాలో పలుచోట్ల బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి భరతం పడుతున్నారు పోలీసులు. శనివారం ఒక్కరోజే 80మందిని అరెస్ట్ చేశారు. క్రికెట్ బెట్టింగ్‌లో కీలకంగా ఉన్న టీడీపీ నేత బ్రహ్మనాయుడు సహా నలుగురిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్‌స్టేషన్లలో విలేకరుల సమావేశం నిర్వహించి, నిందితుల వివరాలను వెల్లడించారు.

గూడూరు : గూడూరు సబ్ డివిజన్ పరిధిలోని గూడూరు రూరల్, చిల్లకూరు, 1వ, 2వ పట్టణ స్టేషన్ల పరిధిలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న 42 మందిని శనివారం అరెస్ట్ చేశామని, వారిలో 4 సబ్ బుకీలు కాగా, 38 మంది పంటర్స్ అని గూడూరు ఇన్‌చార్జి డీఎస్పీ కేవీ రాఘవరెడ్డి తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నూరులో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న నవశేఖర్ ఇంటిపై దాడి చేసినట్లు తెలిపారు. దీంతో అక్కడ ఉన్న నవశేఖర్‌తో పాటు షఫీ, బ్రహ్మనాయుడు, జనార్దన్‌రెడ్డి రాడ్లు, కర్రలతో పోలీసులుపై దాడికి పాల్పడినట్లు తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే చిల్లకూరులోని చింతవరం గ్రామానికి చెందిన గిరీష్‌కుమార్ ఇంటిపై ఎస్సై అంకమ్మ తన సిబ్బందితో దాడి చేసి చాకిరి సురేష్, బూదూరు సుబ్బయ్య, వెంకటేష్ , మహమ్మద్ అలీ తదితరులతోపాటు 11 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. 1వ, 2వ పట్టణ స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన 27 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇక్కడ రూ.63,800నగదు, టీవీ, 30పైగా మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సబ్ బుకీలు నలుగురిపై నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. రిమాండ్ నిమిత్తం వారిని కోర్టుకు హాజరుపరచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు సుబ్బారావు, అక్కేశ్వరరావు, ఎస్సైలు శ్రీనివాసులురెడ్డి, సుధాకర్, నరేష్, అంకమ్మ, ఏడుకొండలు పాల్గొన్నారు.

పొదలకూరులో 15మంది..

పొదలకూరు : పొదలకూరు పరిసర ప్రాంతాల్లో 15 మంది పంటర్లను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1.73 లక్షల నగదు, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఆత్మకూరు డీఎస్పీ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. 15 మంది పంటర్లు నెల్లూరు బాలాజీనగర్‌లో పెసళ్ల సతీష్ ఇంట్లో బెట్టింగ్‌కు పాల్పడుతున్న సమయంలో ఎస్సై అల్లూరు జగత్‌సింగ్ దాడి చేసి అరెస్ట్ చేసినట్టు వెల్లడించారు. పొదలకూరుకు చెందిన మన్నెం శ్యామ్‌ప్రసాద్‌నాయుడు వద్ద అరెస్టైన వారు బెట్టింగులు పెట్టేవారన్నారు. అరెస్ట్ చేసిన వారిలో ఉయ్యాల కృష్ణారెడ్డి, సిరిగిరి రాజగోపాల్‌రెడ్డి అలియాస్ రాజారెడ్డి, పెసళ్ల సతీష్, మన్నవరపు సంపత్‌కుమార్, షేక్ ఫయాజ్, పలుకూరు శ్రీనివాసులురెడ్డి, తరుగు నాగేంద్ర, గజ్జెల వెంకటేశ్వర్లు, రాచపూటి పెంచలరాంబాబు, కండే మురళీ, పెరిచర్ల మాల్యాద్రి, గాలి వెంకటేశ్వర్లు, లెక్కల శ్రీనివాసులురెడ్డి ఉన్నట్లు తెలిపారు.

టీడీపీ నేత బ్రహ్మనాయుడిపై నాన్‌బెయిలబుల్ కేసు

పరారీలో ఉన్న క్రికెట్ బుకీ, టీడీపీ నేత దారపనేని బ్రహ్మనాయుడిని పోలీసులు గూడూరులో అరెస్ట్ చేశారు. అతనిపై నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు చేశారు. అతనిని కేసునుంచి తప్పించేందుకు అధికారపార్టీ నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అతను నగర స్థాయి నేత కావడంతో కార్పొరేటర్లు, మంత్రులతో కూడా పరిచయాలున్నాయి. ఈ పరిచయాలను కాస్తా పోలీసుల్లో పలుకుబడిని పెంచాయి. దీంతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటూ బెట్టింగ్ రాకెట్‌లో కీలక వ్యక్తిగా మారాడు.

నెల్లూరు రూరల్ పరిధిలో నలుగురు

నెల్లూరు(వేదాయపాళెం) : నెల్లూరు రూరల్ పరిధిలోని కొత్తకాలువ, నారాయణరెడ్డిపేట ప్రాంతాల్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు. రూరల్ పోలీసుస్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీఐ మాట్లాడుతూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న వారి నుంచి రూ.10,300 నగదు, ఎల్ఈడీ టీవీ, నాలుగు సెల్‌ఫోన్లు, స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కొత్తకాలువకు చెందిన పిల్లల రామకృష్ణ, నారాయణరెడ్డిపేటకు చెందిన పముజుల శేఖర్, పడవల వెంకటశేషయ్య, కూనం భరత్‌రెడ్డిని నారాయణరెడ్డిపేట సమీపంలోని ఈశ్వరయ్యతోట వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై శేఖర్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నగర పరిధిలో ఆరుగురు

నెల్లూరు సిటీ : క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఆరుగురుని మూడో నగర పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుస్టేషన్‌లో సీఐ పాపారావు విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. సంతపేటలోని ఈద్గామిట్టలో కొందరు క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న సమాచారంతో ఎస్సై వెంకటేశ్వరావు దాడి చేసి, బెట్టింగ్ ఆడుతున్న ఆరుగురుని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. వారి నుంచి రూ.2వేల నగదు. 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

కోవూరులో 13మంది

కోవూరు : క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న 13 మంది పంటర్లను అరెస్ట్‌చేసినట్లు కోవూరు ఇన్‌చార్జ్ సీఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. అరెస్టైన వారిలో కోవూరుకు చెందిన కలిపి రామిరెడ్డి, గుంజి వెంకటహరీష్, దువ్వూరు శివ, కాదూరు మహేష్, ఎస్‌కే బాబర్, మురళీమోహన్, సద్దామ్, ఎస్‌కే అబ్దుల్ అలీమ్, ఎస్‌కే హర్షద్, విడవలూరు ప్రాంతానికి చెందిన కాటా సురేష్‌రెడ్డి, అల్లూరు మండలానికి చెందిన కొండూరు వాసు, కొండూరు శివ, కొడవలూరు మండలానికి చెందిన కటారి హాజరత్తయ్య తదితరులున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై వెంకట్రావ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


బెట్టింగ్ రాయుళ్లను అరెస్ట్ చేసిన మూడో నగర పోలీసులు


వివరాలు వెల్లడిస్తున్న సీఐ దుర్గాప్రసాద్


పొదలకూరు పోలీస్‌స్టేషన్లో పంటర్లు

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్


నిందితుడు వెల్ల వినోద్

తడ : స్థానిక రైల్వే స్టేషన్‌లో రాత్రి నిద్రిస్తున్న మహిళను బలవంతంగా లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డ తమిళనాడుకు చెందిన వ్యక్తిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వివరాల మేరకు. 2015లో భార్యభర్తలు తడ రైల్వే స్టేషన్‌లో నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో తమిళనాడులోని తిరువళ్లూరుకు చెందిన వెల్ల వినోద్ కుమార్ అలియాస్ వెల్లా, తడలోని సెల్వకుప్పంకు చెందిన మరో వ్యక్తితో కలిసి ఆ మహిళను బలవంతంగా పొదల్లోకి లాక్కెళ్లారు. అక్కడ ఆమెపై అత్యాచారం చేసి, అడ్డువచ్చిన వ్యక్తిని కత్తితో బెదిరించి అతని వద్ద ఉన్న ఫోను, రూ.500నగదును లాక్కుని వెళ్లిపోయారు. ఈ కేసుకు సంబంధించి అప్పట్లోనే స్థానిక నిందితుడిని అరెస్టు చేశారు. వెల్ల వినోద్ కుమార్‌ను సూళ్లూరుపేట సీఐ ఎన్.కిషోర్‌బాబు అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరించారు. వినోద్‌పై తమిళనాడులో అనేక కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు. తడ ఎస్ఐ డి.వెంకటేశ్వరరావు, ఐడీ పార్టీ ఏఎస్సై శేఖర్, మునీర్ బాషా, హోంగార్డులు మురళి, చంద్రలను ఈ సందర్భంగా సీఐ అభినందించారు.

గృహోపకరణాల ఏజెన్సీ పేరుతో మోసం


బ్యాంకు ఖాతాలో జమచేసిన నగదు రసీదు

వెంకటాచలం: గృహోపకరణాల ఏజెన్సీ ఇస్తామని నమ్మబలికి ఇద్దరికి కుచ్చుటోపీ పెట్టిన ఘటన మండలంలోని అనికేపల్లిలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. అనికేపల్లికి చెందిన తలారి రమణయ్య, యనమల సుధాకర్ ఇళ్లకు మార్చి 3న రామాచారి, శంకరాచారి అనేపేర్లతో ఇద్దరు వచ్చారు. కొంత నగదు చెల్లిస్తే గృహోపకరాణాల ఏజెన్సీ ఇస్తామని నమ్మబలికారు. పలు వస్తువులను వారి ఇళ్లలో ఉంచి అమ్మకాలు జరిగిన తర్వాత నగదు కోసం వస్తామని రమణయ్య, సుధాకర్‌లను నమ్మించారు. ఏజెన్సీ నిర్వహిస్తే జీతంతోపాటుగా కమీషన్ వస్తుందని చెప్పడంతో నగదు చెల్లించేందుకు బాధితులు సమ్మతించారు. బైక్ ఇచ్చేందుకు రూ.9,200, ఏజెన్సీ డిపాజిట్‌కు మొత్తం కలిపి రూ.16,560 వారి ఖాతాల్లో జమ చేశారు. నిందితులు రెండు రోజుల్లో వస్తామని చెప్పి వారికి ఒక ఫోన్ నంబరు ఇచ్చి వెళ్లారు. అప్పటి నుంచి వస్తువులు, బైక్ కోసం ఆ ఇద్దరికి ఫోన్ చేస్తే రేపు, ఎల్లుండి అంటూ మాట దాటవేస్తూ వచ్చారు. ప్రస్తు వారి ఫోన్‌లు స్విచ్‌ఆఫ్ అని వస్తున్నాయని, బాధితులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఫోన్ నంబర్లు ఇచ్చి రామాచారి, శంకరాచారి పేర్లతో ఇద్దరు మోసం చేశారని ఇస్లాంపేటకు చెందిన అమినాబి అనే మహిళ మే 25న వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను వేడుకొన్నారు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

30న కావలికి డీజీపీ రాక



తుది మెరుగులు దిద్దుకుంటున్న పోలీసు కమాండ్ కంట్రోల్ భవనం

కావలి: రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావు ఈ నెల 30ను కావలికి రానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్మిస్తున్న కంట్రోల్ కమాండ్ భవనాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంద సీసీ కెమెరాలు రికార్డు చేసే వీడియో దృశ్యాలను ప్రతిక్షణం పర్యవేక్షించే అధునాతన టెక్నాలజీని ఈ భవనంలో సమకూర్చనున్నారు. ఈ భవనంలోనే అతిథి గృహాన్ని, ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు. మరో వారం రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి కానున్నాయి. కాగా కమాండ్ కంట్రోల్ భవన నిర్మాణాన్ని పర్యవేక్షించిన కావలి డీఎస్పీ ఎస్ రాఘవరావు ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆలోగానే డీజీపీ చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమానికి మాజీ ఎస్పీ విశాల్‌గున్నీ సైతం హాజరుకానున్నట్లు తెలిసింది. ఈ నెల 25న వినాయక చవితి, నిమజ్జన కార్యక్రమాలు, విశాల్‌గున్నీ విధులు నిర్వర్తిస్తున్న తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 30 వతేదీని ఖాయం చేశారు.

ఉపకార వేతనాల దరఖాస్తునకు 28 వరకు గడువు

నెల్లూరు రూరల్ : గత విద్యా సంవత్సరం 2016–17 కొన్ని కోర్సులకు ఆలస్యంగా కౌన్సెలింగ్ నిర్వహించడంలో ఆయా కోర్సుల్లో చేరిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, బీసీ–సీ, మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మధుసూదనరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్, రెండేళ్ల బీఎస్సీ నర్సింగ్, పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్, బీపీటీ, ఎంపీటీ, బీఎస్సీ–ఎంఎల్‌టీ, బీఏఎంఎస్, బీహెచ్‌ఎంఎస్, బీఎన్‌వైఎస్, బీయూఎంఎస్, ఆయుర్వేదిక్ ఎండీ, హోమియో ఎండీ, బీఎస్సీ అగ్రికల్చర్, బీవీఎస్‌సీ, లా కోర్సులకు కోర్సులకు కౌన్సెలింగ్ లేటుగా జరిగిందన్నారు. ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులు 2016–17 విద్యా సంవత్సరం స్కాలర్ షిప్ కోసం ఆన్‌లైన్‌లో జ్ఞానభూమి పోర్టర్‌లో ఈ నెల 28వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత కళాశాల యాజమాన్యం విద్యార్థులు ఉపకార వేతనాలకోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కలిగించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆక్వా కల్చర్ కోర్సుకు దరఖాస్తుల స్వీకరణ

వెంకటాచలం: కావలిలోని విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో ఎంఎస్సీ ఆక్వా కల్చర్ కోర్సును కొత్తగా ప్రారంభిస్తున్నట్లు పీజీ సెట్ కన్వీనర్ జవహర్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులో చేరేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీఎస్సీలో బయోలజీని ఒక సబ్జెక్ట్‌గా చదివి, 2017లో వీఎస్‌యూ పీజీసెట్, ఎస్వీయూ పీజీసెట్ రాసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నెల్లూరులోని శోధన్‌నగర్‌లోని పీజీ సెట్ కార్యాలయంలో 28లోగా సర్టిఫికెట్లతో సంప్రదించాలని సూచించారు.

గణితావధానం రేపు

నెల్లూరు (టౌన్): కొండాపురంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో సోమవారం గణితావధానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సరసా శ్రీనివాస్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ గణితావధాని సూర్యనారాయణమూర్తి గణితంలో వస్తున్న మార్పులు, బోధనా విధానాలపై గణిత ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. స్టేట్ రీసోర్స్ పర్సన్ సీవీ రమేష్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నరసింహమూర్తి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారీపై సూచనలు, సలహాలు అందజేస్తారని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల గణిత ఉపాధ్యాయులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 94414 43131లో సంప్రదించాలని కోరారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 34.6°/ కనిష్టం: 28.0°

నేడు
బలమైన గాలులు వీచే అవకాశం.
ఉదయం వేడిగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది
గరిష్టం: 32 సీ, కనిష్టం: 26 సీ

సోమవారం
ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం: 32 సీ, కనిష్టం: 25 సీ.

మంగళవారం
ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
ఉదయం వేడిగా ఉంటుంది.
గరిష్టం: 33 సీ, కనిష్టం: 26 సీ

సోమశిలలో 6.568 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో శనివారం సాయంత్రానికి 6.568 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలాశయం నుంచి పెన్నార్ డెల్టాకు 350 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జలాశయంలో 81.482 మీటర్ల మట్టం నమోదైంది. సగటున 32 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథావుతోంది.

కండలేరులో 3.719 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 3.719 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ సురేష్ తెలిపారు. సత్యసాయిగంగ కాలువకు 230, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ప్రత్యేక సెలవు ప్రకటనపై హర్షం

నెల్లూరు(సెంట్రల్): 60 రోజుల సమైక్యాంధ్ర సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవుగా ప్రకటించడంపై ఏపీఎస్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రయ్య శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో సమ్మెలో పాల్గొన్న సుమారు 60 వేల మంది కార్మికులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు పర్యటన నేడు

ముత్తుకూరు: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు మండలంలోని నేలటూరులో ఆదివారం ఉదయం పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల నేతలు తెలిపారు. ఏపీజెన్‌కో ప్రాజెక్టులో ఉద్యోగాల భర్తీ, దళితవాడ తరలింపు, కాలుష్యం, తదితర సమస్యలపై స్థానిక దళితవాడలో సభ నిర్వహిస్తారని వివరించారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.3,010

22 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.2,787

వెండి కిలో రూ.40,300

వెండి గ్రాము రిటైల్ ధర రూ.42.20

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 94
లేయర్	₹ 82
బ్రాయిలర్ చికెన్	₹154
స్కిన్‌లెస్ చికెన్	₹ 180
లేయర్ చికెన్	₹ 140

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	1000	2500	600
గూడూరు	600–800	900–1400	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
28.2°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5


బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	జ్యూక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	భవిత
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
రా.07.30	స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్



జోష్.. లిటిల్ చాంప్స్



సంప్రదాయ దుస్తులతో సందడి చేశారు. ఆధునిక వస్త్రధారణతో అదరగొట్టారు. మెలోడియస్ మ్యూజిక్ నడుమ.. హుషారెత్తించే నృత్యాలతో జోష్ నింపారు. నగరంలోని ఎంజీబీ మాల్‌లో శనివారం రాత్రి నిర్వహించిన మ్యాక్స్ లిటిల్ చాంప్ బిగ్ టాలెంట్ షోలో చిన్నారులు హుషారుగా పాల్గొన్నారు. – నెల్లూరు (బృందావనం)





నాలుగో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె



ఏఐజీడీఎస్‌యూ ఉద్యోగుల సమ్మె

నెల్లూరు (మినీబైపాస్) : తపాలా శాఖ ఏఐజీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యోగుల సంఘం సమ్మె శనివారం నాలుగో రోజు కూడా కొనసాగింది. శనివారం ఉదయం ఏఐజీడీ ఎస్‌యూ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ట్రంక్‌రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలను వేసి అక్కడ నుంచి ప్రధాన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.ఆంజనేయులు మాట్లాడుతూ తపాలా శాఖలోని 2.60 లక్షల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులతో వెట్టి చాకిరీ చేయిస్తూ పార్ట్‌టైమ్ ఉద్యోగులుగా పరిగణించడం దారుణమన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు, తమ హక్కుల కోసం చేస్తున్న న్యాయబద్ధమైన సమ్మెకు ఏఐటీయూసీ తమ సంపూర్ణ మద్దతును ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలాశాఖ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి దుడ్డు రమేష్‌బాబు, డిప్యూటీ సెక్రటరీ పీవీ సుభాషిణి, ఏఐజీడీఎస్‌యూ డివిజన్ సెక్రటరీ ఎండీ ఇస్మాయిల్, కోశాధికారి ఆర్.సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ. టి.వేమయ్య, ఎల్.రవికుమార్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణచైతన్యలో సాఫ్ట్‌స్కిల్స్‌పై శిక్షణ



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

నెల్లూరు (టౌన్) : కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో శనివారం డిగ్రీ ఫైనల్ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బెంగళూరుకు చెందిన ఎంఎన్‌సీ కంపెనీ ఎచ్‌ఆర్‌లు పర్సనాల్టీ డెవలప్‌మెంట్, మాక్ ఇంట ర్వ్యూ స్, టీమ్ బిల్డింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్లు చంద్రశేఖరరెడ్డి, కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు నెలల పాటు శిక్షణ ఉం టుందన్నారు. డీన్ సుధారాణి, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

మెడికల్ ప్రాక్టీషనర్ మృతికి సీపీడబ్ల్యూఏ సంతాపం

నెల్లూరు (బారకాసు) : మెడికల్ ప్రాక్టిషనర్ గంటికోట రాజగోపాల్ ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ (సీపీడబ్ల్యూఏ) సంతాపం తెలిపింది. శనివారం నగరంలోని సండేమార్కెట్ సమీపంలోని ఆ అసోసియేషన్ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే సిరాజ్ మాట్లాడుతూ తమ తోటి మెడికల్ ప్రాక్టీషనర్ రాజగోపాల్ ఆర్థిక ఇబ్బందులకు గురైన నేపథ్యలో ప్రభుత్వం ఏదైనా సాయం చేస్తుందన్న ఆశతో సీఎం చంద్రబాబును కలిసి తన మొర వినిపించేందుకు సచివాలయానికి వెళ్లారన్నారు. అక్కడ రాజగోపాల్‌ను ఎవరు పట్టించుకోకపోవడంతో మనస్థాపం చెంది పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. రాజగోపాల్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసోసియేసన్ సభ్యులు బాలకృష్ణ, ఆరీఫ్, డాక్టర్ హరిత, డాక్టర్ మల్లికార్జున, గురువారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ ఈడీపై విచారణ చేయించాలి

- లేకుంటే కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- బీసీ సంఘాల నాయకుల హెచ్చరిక



మాట్లాడుతున్న జనార్దన్‌రాజు

నెల్లూరు (సెంట్రల్) : బీసీ కార్పొరేషన్ ద్వారా వచ్చే రుణాలు బినామీల పేర్లతో పక్కదారి మళ్లిస్తున్న ఈడీ వెంకటస్వామిపై విచారణ చేయించి చర్యలు తీసుకోవా లని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షుడు డి జనార్దన్ రాజు డిమాండ్ చేశారు. నగరంలోని విజయమహల్ గేటు వద్ద ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నామని ఈడీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్ని రూ.కోట్లు ఎవరికి ఇచ్చారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే రుణాలను అధికార పార్టీ నాయకులు అండతో వారి బంధువుల పేరిట, కార్యాలయంలోని తన సామాజిక వర్గానికి చెందిన సిబ్బంది బినామీ పేర్లతో దోచుకున్నారని ఈడీపై ఆరోపణలు చేశారు. చాలా వరకు రుణాలను ఈడీ వెంకటస్వామి ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న దళారుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని వారికే కేటాయిం చారని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్ అధికారులు, పలు వురు బ్యాంక్ అధికారులు కుమ్మక్కై రాజకీయం చేస్తూ అసలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన చెందారు. బీసీ కార్పొరేషన్ ఈడీపై విచారణ చేస్తే పలు విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. లేని పక్షంలో జిల్లాలోని బీసీలు అందరం కలిసి ఈడీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కిన్నెర మాలకొండయ్య, మస్తాన్ బాబు, బెల్లంకొండ వరలక్ష్మి, విజయమ్మ పాల్గొన్నారు.

లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్ అమలు

నెల్లూరు సిటీ : ఎవరైనా బయట ప్రాంతాలకు, వివాహ కార్యక్రమాలు.. విహా రయత్రాలకు వెళ్లే ముందు స్థానిక స్టేషన్‌లో సమాచారం అందిస్తే ఆ ఇళ్లలో లాక్ట్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామని ఇన్‌చార్జ్ నగర డీఎస్పీ బాలసుందరరావు అన్నారు. నగరంలోని సీసీ ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు నగరంలోని ఆరు, రూరల్ స్టేషన్ పరిధిలోని ఇంటి యజమానులు తమ ఇంటి భద్రత కోసం తమకు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పుడు వెళ్లతారో తెలిపితే వారి ఇంట్లో లాక్డ్ హౌస్ సిస్టమ్‌ను తమ కానిస్టేబుల్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఊరి నుంచి తిరిగి వచ్చే వరకు మీ ఇంటి భద్రత తమదేనన్నారు. ఇంటి యజమాని చేయాల్సింది యాప్ ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ డౌన్‌లోడ్ చేసుకుని సమాచారం ఇస్తే చాలన్నారు.

నేడు వీఆర్ఏల జిల్లా సర్వసభ్య సమావేశం

నెల్లూరు (అర్బన్) : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ అమరావతి జేఏసీ, గ్రామ రెవెన్యూ అధికారుల సంయుక్త సహకారంతో ఆదివారం స్థానిక ఎన్‌జీఓ హోంలో గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) జిల్లాస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఏపీఆర్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంపాటి పెంచలరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీఆర్ఏలు పేరుకు పార్ట్‌టైం అని చెబుతున్నా.. ప్రభుత్వం వారితో 24 గంటలు పనిచేయించుకుంటోందన్నారు. కనీస గౌరవం కూడా ఇవ్వటం లేదన్నారు. అతి తక్కువ గౌరవ వేతనంతో వారు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. ఈ విషయాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. వీఆర్ఏలు సకాలంలో సభకు హాజరు కావాలని కోరారు.

బీజేపీ ఓబీసీ పదాధికారుల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తుళ్లూరి సూరిబాబు

నెల్లూరు (బారకాసు) : బీజేపీ ఓబీసీ పదాధికారుల సమావేశం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శని వారం నిర్వహిం చారు. ఈ నెల 28న విజయవాడలో జరిగే బీసీలతో అమిత్‌షా ఆత్మీయ సమావేశానికి జన సమీకరణపై చర్చించారు. జిల్లా వ్యాప్తంగా ఓబీసీ మండల కమిటీల ఏర్పాటు, బీసీల సమస్యలపై చర్చించారు. బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బత్త కిష్టయ్య, ఓబీసీ జిల్లా ఇన్‌చార్జ్ తుళ్లూరి సూరిబాబు, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి గట్టుబోయిన పెద్ద రోశయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భీమన శ్యాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచలయ్య పాల్గొన్నారు.

వరుస దాడులను ఆపాలి

– సీఐయూటీ జిల్లా అధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు


మాట్లాడుతున్న కత్తి శ్రీనివాసులు

బుచ్చిరెడ్డిపాళెం : నెల రోజులుగా వాహనాలపై రవాణా శాఖ అధికారులు, పోలీసులు చేస్తున్న వరుస దాడులను ఆపాలని సీఐయూటీ జిల్లా అధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశా. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరుస దాడులతో నెల రోజులుగా ఆటో కార్మికులు పోలీస్ స్టేషన్, కోర్టు చుట్టూ తిరుగుతున్నారన్నారు. జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో 60 వేల మంది ఆటో డ్రైవర్లలో 10 వేల మందికి మాత్రమే బ్యాడ్జీలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం చదువును అర్హతగా కాకుండా, నైపుణ్యాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఆటో కార్మికులందరికీ డ్రైవింగ్ లైసెన్స్‌ల, బ్యాడ్జీలు మంజూరు చేయాలని ఆయన కోరారు. పై సమస్యల పరిష్కారం కోసం సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు హాజరుకావాలని ఆయన కోరారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేష్, మండలాధ్యక్షుడు మునీర్ అహ్మద్, కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.

అప్పులే అసువులు తీశాయి

సోమశిల : అప్పుల బాధలు, మనస్తాపంతో ఆర్‌ఎంపీ వైద్యుడు రాజగోపాల్ (53) ఆత్మహత్య చేసుకున్నారు. మండలంలోని పాతాళపల్లికి చెందిన గండికోట రాజగోపాల్ ఆర్‌ఎంపీగా వైద్యం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఐదేళ్లక్రితం బుచ్చిరెడ్డిపాళెంలోని రామచంద్రా పురానికి ఆయన మకాం మార్చారు. భార్య మరణించడంతో ఉన్న ఇద్దరు కొడుకులను చూసుకుంటూ అక్కడే ఉండేవారు. ఈ నేపథ్యంలో అప్పులు అధికమై.. ఆ బాధలు తాళలేక పోయారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తన గోడు వెళ్లబుచ్చునేందుకు వెళ్లాడు. అక్కడ అనుమతి లేకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. సాయంత్రం విషం తాగి సచివాలయంలోనే ఆత్మహత్య చేసుకున్నాడు. అతని మృతదేహం కోసం బంధువులు గుంటూరుకు వెళ్లారు.

కుంగుతోంది కిడ్నీ

నెల్లూరు (బారకాసు) : అత్యధిక కిడ్నీ బాధితులున్న జిల్లాల్లో నెల్లూరు నాలుగో స్థానంలో ఉంది. మారుతున్న జీవన విధానం, ఫ్లోరైడ్ నిండిన నీళ్లు.. ఆహార పదార్థాల్లో రసాయనాలు, జన్యు సంబంధ సమస్యలు వంటి కారణాల వల్ల జిల్లాలో కిడ్నీ బాధితులు పెరుగుతున్నారు. అధికారిక అంచనా ప్రకారం జిల్లాలో కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న వారు 2.89 లక్షల మంది. ఉన్నారు. వీరిలో కిడ్నీ వ్యాధి ముదిరిపోయి చివరి దశలో డయాలసిస్ చేయించుకుం టున్న కేసులు నెలకు 900 వరకు నమోదవుతున్నాయి. కిడ్నీ బాధితుల్లో చిన్నారులు సైతం ఉండటం కలవరపెడుతోంది. జిల్లాలో సముద్ర తీరం విస్తరించి ఉండటం.. కొన్ని ప్రాంతాల్లో తాగునీటిలో ఫ్లోరైడ్ ఉండటం ఇందుకు ప్రధాన కారణాలని వైద్యులు చెబుతున్నారు. కలిగిరి, వింజమూరు, అనంతసాగరం, ఆత్మకూరు, కొండాపురం, పొదలకూరు, వరికుంటపాడు, ఉదయగిరి మండలాల్లో నీటిలో ఫ్లోరైడ్ ఉంటోందని స్పష్టం చేస్తున్నారు.

మరికొన్ని కారణాలివీ

- మధుమేహం (డయాబెటిస్) బారిన పడిన వారిలో 40 శాతం మందికి కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది
- మూత్రంలో ప్రొటీన్ పోతుండటం
- నొప్పుల మాత్రలు అధికంగా వాడటం, యూరిన్ ఇన్ఫెక్షన్, కిడ్నీలో రాళ్లు
- వంశపారపర్యంగాను, జన్యు లోపం వల్ల



ప్రాథమిక దశలో గుర్తిస్తే మేలు

కిడ్నీ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే ఎంతో మేలు. లేకుంటే ప్రమాదకరంగా మారుతుంది. కిడ్నీ వ్యాధి ముదిరితే గుండెపోటు లేక పక్షవాతంతో మరణించే ప్రమాదం ఉంది. జిల్లాలో 3 లక్షల మందికి వివిధ రకాల కిడ్నీ వ్యాధులు ఉండే అవకాశం ఉందని అంచనా. వీరిలో కేవలం 20 వేల మంది మాత్రమే ముందస్తుగా సంబంధిత వైద్యుడిని కలసి తగిన వైద్యం పొందుతున్నారు. మిగిలిన వారంతా కిడ్నీ వ్యాధి ముదిరిన తరువాత చివరి దశలో మాత్రమే ఆస్పత్రులకు వస్తున్నారు.

– డాక్టర్ మాధవ్‌దేశాయి, చీఫ్ నెఫ్రాలజిస్ట్, సింహపురి హాస్పిటల్స్

నెలకు 900 డయాలసిస్ కేసులు

అధికారిక అంచనా ప్రకారం నెల్లూరులోని జిల్లా కేంద్ర ఆస్పత్రి సహా డయాలసిస్ సౌకర్యం గల 11 ఆస్పత్రుల్లో ప్రతినెలా సుమారు 900 మంది కిడ్నీ బాధితులు డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఈ ఏడాది మే నెలలో 897 కేసులు నమోదు కాగా.. జూన్, జూలై నెలల్లోనూ అదే స్థాయిలో నమోదయ్యాయి.

లక్షణాలు

- కిడ్నీ వ్యాధులకు గురైన వారిలో మొదట్లో పాదాల వాపు
- ఆ తరువాత కాళ్లు మొత్తం వాస్తాయి. కళ్లు చుట్టూ వాపు, బీపీ అధికంగా ఉండటం, మూత్రం తగ్గిపోవడం
- మూత్రంలో నురగ రావడం, రక్తహీనత (అనీమియా) ఏర్పడటం, చిన్న పనికే అలసిపోవడం, ఎముకల్లో నొప్పులు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- మధుమేహ బాధితులు విధిగా ఏడాదికి ఒకసారి కిడ్నీ పరీక్ష చేయించుకోవాలి
- వీలైనంత వరకు నొప్పుల నివారణ మాత్రల వాడకం తగ్గించుకోవాలి
- ప్రతిరోజు 3 లీటర్ల మంచి నీటిని తాగాలి
- అధిక బరువు ఒబెసిటీ, ఊబకాయం లేకుండా చూసుకోవాలి
- పొగ తాగడం మానేయాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి
- మాంసాహారం తగ్గించడం లేదా మానేయడం మంచిది

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో నమోదైన డయాలసిస్ కేసులు

సంవత్సరం	కేసుల సంఖ్య
2012	836
2013	1,340
2014	1,558
2015	1,220
2016	1,029
2017 జూలై వరకు	375

బాధితులు ఏం కోరుతున్నారంటే..

- డయాలసిస్ కోసం పెద్దాస్పత్రికి వచ్చే రోగితోపాటు సహాయకునికి ఉచిత బస్‌పాస్ ఇవ్వాలి
- ప్రతి రెవెన్యూ డివిజన్ కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి
- కిడ్నీ రోగులకు చేసే ఫిస్టులా ఆపరేషన్లు ఒకసారి ఫెయిలైనా రెండోసారి కూడా ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఉచితంగా చేయాలి
- రోగి అవసరాన్ని బట్టి ప్రతి డయాలసిస్‌కు ఒకసారి బ్లడ్ ఇంజెక్షన్, ఐరన్ ఇంజెక్షన్లు ఉచితంగా ఇవ్వాలి
- డయాలసిస్‌కు వచ్చిన రోజున రోగితోపాటు సహాయకునికి కూడా ఆహారం ఇవ్వాలి
- ఆయాసంతో బాధపడే డయాలసిస్ రోగులకు నెబిలైజేషన్ పరికరాలను ఉచితంగా అందించాలి
- దాతల నుంచి ప్రభుత్వమే మూత్రపిండాలను సేకరించి రోగులకు ఉచితంగా ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్లు చేయించాలి.

బోరు బావులు పూడ్చండి

నెల్లూరు (అర్బన్) : జిల్లాలో నిరుపయోగంగా వదిలేసిన బోరుబావులను గుర్తించి వెంటనే వాటిని పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జ్ జేసీ వెంకటసుబ్బారెడ్డి, డ్వామా పీడీ హరిత మండల అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర అధికారులతో మాట్లాడారు. పలుచోట్ల నీరు పడక ఓపెన్ చేసి ఉంచిన బోరుబావుల్లో పిల్లలు పడి మరణిస్తున్నారన్నారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా , డ్వామా పీడీ, ఆర్డీఓలు ఎక్స్‌అఫిషియో సభ్యులుగా కమిటీ ఉంటారన్నారు. మండల స్థాయిలో కూడా అధికారులతో కమిటీ ఏర్పాటు ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు, కిందిస్థాయి సిబ్బంది ఓపెన్‌గా ఉన్న బోరుబావులను గుర్తించి వాటిని రాళ్లతో పూడ్చి వేయడం, మూతలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు.

అందరికీ గ్యాస్ కనెక్షన్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి టి.ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని కిరోసిన్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరికీ గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నామన్నారు. గ్యాస్ కనెక్షన్లు లేనివారి వివరాలను తహసీల్దార్లు గుర్తించాలని సూచించారు. బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు వెంకటస్వామి, అంబేడ్కర్ మాట్లాడుతూ 2017–18 సంవత్సరానికి రుణాల మంజూరు లక్ష్యసాధనలో ఎంపీడీఓలు సహకరించాలని కోరారు. బ్యాంక్ పరిధిలో 1:2 పద్ధతిలో లబ్ధిదారులను ఇంటర్వ్యూలకు పిలిచి ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఇన్‌చార్జ్ సీఈఓ వసుమతి, ఐటీడీఏ పీఓ కమలకుమారి పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇన్‌చార్జ్ జేసీ వెంకటసుబ్బారెడ్డి, డ్వామా పీడీ హరిత

నంద్యాల ఎన్నికలకు 242 మంది జిల్లా పోలీసులు

నెల్లూరు సిటీ : కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో శనివారం నెల్లూరు జిల్లా నుంచి 242 మంది పోలీసులు బందోబస్తుకు వెళ్లారు. ఒక అడిషనల్ ఎస్పీ, 11 మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 25 మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్, 75 మంది కానిస్టేబుల్స్, 25 మంది మహిళా కానిస్టేబుల్స్, 25 మంది హోంగార్డులు, 60 మంది ఏఆర్ పోలీసులు ఉన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మెగా మేళా

నెల్లూరు (మినీబైపాస్) : బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మెగా మేళాను ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ పీజీఎం రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులకు ఉచిత సిమ్ కార్డును అందజేయనున్నారని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పోగొట్టుకున్న నగదు అప్పగింత

- దొరికిన రూ.2.13 లక్షలను అప్పగించిన వైనం

బిట్రగుంట: సికింద్రాబాద్ నుంచి గూడూరు వెళుతున్న సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో ఓ ప్రయాణికుడు నాలుగు రోజుల క్రితం పోగొట్టుకున్న రూ.2.13 లక్షల నగదును జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది చొరవతో శనివారం బాధితుడికి అందజేశారు. జీఆర్పీ ఎస్ఐ భాస్కర్ వివరాల మేరకు.. నెల్లూరులోని శ్రీ షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు చెందిన త్రివేద్ తన స్నేహితులతో కలసి తునిలో పెళ్లికి వెళ్లి తిరిగి ఆగస్టు 15న సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నాడు. ఈ క్రమంలో కావలి దాటిన తర్వాత తన వద్ద ఉన్న రూ.2.13 లక్షల నగదు ఉన్న కవర్‌ను పోగొట్టుకున్నాడు. అదే రైలులో బాపట్ల నుంచి బిట్రగుంట వెళ్తున్న రాజేష్ అనే ప్రయాణికుడికి ఆ కవరు దొరికింది. కవరు ఎవరిదని ప్రశ్నించగా ప్రయాణికులెవరూ స్పందించకపోవడం, పెద్ద మొత్తంలో నగదు ఉండటంతో రైల్వే పోలీసులకు నగదున్న కవరును అందించాడు. బిట్రగుంట జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది ఒంగోలు, నెల్లూరులోని జీఆర్పీ, ఆర్పీఎఫ్ అధికారులకు సమాచారం అందించారు. నగదు పోగొట్టుకున్న త్రివేద్ నెల్లూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. విచారణ అనంతరం జీఆర్పీ ఎస్సై భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం అతడికి నగదు అందచేశారు.


నగదు అందజేస్తున్న జీఆర్పీ ఎస్సై భాస్కర్

ఆ అధ్యాపకుడు మాకొద్దు

• డీకేడబ్ల్యూలో విద్యార్థినుల నిరసన



ధర్నా చేస్తున్న విద్యార్థినులు

నెల్లూరు (టౌన్):

గతంలో విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడి డిప్యుటేషన్ మీద ఇతర కళాశాలలకు వెళ్లిన కెమిస్ట్రీ అధ్యాపకుడు తమకు వద్దంటూ డీకేడబ్ల్యూ కళాశాల విద్యార్థినులు కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. కెమిస్ట్రీ అధ్యాపకుడు కె.ప్రభాకర్ ప్రకాశం జిల్లా కంభం డిగ్రీ కళాశాలలో పనిచేస్తూ డిప్యుటేషన్‌పై డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలకు వచ్చారు. ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించడంతో విద్యార్థినులు కళాశాల ముందు ధర్నా చేశారు. ప్లకార్డులు చేతపట్టి అధ్యాపకుడిని వెంటనే తిరిగి పంపించేయాలంటూ నినాదాలు చేశారు. గత ఏడాది 2015–16 విద్యా సంవత్సరంలో ప్రభాకర్ డీకేడబ్ల్యూ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడిగా పనిచేశారు. ఆ సమయంలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులపై ల్యాబ్‌లో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారంటూ అప్పటి ప్రిన్సిపల్ శైలజకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఉన్నత విద్య కమిషనర్‌కు తెలపడంతో విచారణకు ఆదేశించారు. విచారణలో ఆయన విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు గుర్తించారు. దీంతో ఆయనను డిప్యుటేషన్‌పై గూడూరులోని ఎస్‌కేఆర్ కళాశాలకు పంపించారు. అయితే అక్కడ కూడా ఇదే తరహా ఆరోపణలు రావడంతో ఆయనను ప్రకాశం జిల్లా కంభం డిగ్రీ కళాశాలకు డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. ప్రస్తుతం ఆయన అక్కడ నుంచి మళ్లీ డీకేడబ్ల్యూ కళాశాలకు బదిలీపై వచ్చారు. ఈ నేపథ్యంలో తమపై కెమిస్ట్రీ అధ్యాపకుడు ప్రభాకర్ కక్షపూరితంగా వ్యవహరించే అవకాశం ఉందని, ఆయనను వెంటనే ఇక్కడి నుంచి బదిలీ చేయాలని విద్యార్థినులు నిరసన వ్యక్తం చేశారు. ఎంతసేపటికి ధర్నాను విరమించకపోవడంతో కళాశాల ప్రిన్సిపల్ మస్తానయ్య విద్యార్థినుల దగ్గరకు వచ్చి విషయం అడిగి తెలుసుకున్నారు. ప్రభాకర్‌పై రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే కమిషనరేట్‌కు పంపిస్తామని హామీ ఇచ్చారు. అక్కడ నుంచి నిర్ణయం వచ్చేంత వరకు వేరే అధ్యాపకుడిను బోధనకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

మాపై కక్ష పెంచుకున్నారు



అప్పట్లో లైంగిక వేధింపుల వ్యవహారంలో ఫిర్యాదు చేయడంపై అధ్యాపకుడు ప్రభాకర్ మాపై కక్ష పెంచుకున్నారు. ఆయన వస్తే మాకు సెక్యూరిటీ ఉండదు. ఆయన తరగతులకు మేం ఎవరం వెళ్లం. ఆయనను ఇక్కడి నుంచి బదిలీ చేయాలి. ఆయనను ఇక్కడి నుంచి పంపించకపోతే ఎట్టి పరిస్థితుల్లో కళాశాలకు వెళ్లేదిలేదు. –రజిత, స్వప్న

కావాలనే దుష్ప్రచారం



కళాశాలలో కొంతమంది అధ్యాపకులు కావాలనే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. విద్యార్థినులపై ఎలాంటి లైంగిక వేధింపులకు పాల్పడలేదు. 2012 నుంచి డీకేడబ్ల్యూ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నాను. విద్యార్థినులను కొందరు రెచ్చగొట్టి నాపై ఉసిగొల్పుతున్నారు.

–ప్రభాకర్, కెమిస్ట్రీ అధ్యాపకుడు

నేటినుంచి దేవాలయాల సందర్శన పాదయాత్ర

వెంకటగిరి రూరల్: దేవాలయాల పరిరక్షణ ధ్యేయంగా హిందూ దేవాలయ ప్రతిష్ఠాన పీఠం పీఠాధిపతి కమలానంద భారతి స్వామి ఆధ్వర్యంలో దేవాలయాల సందర్శన పాదయాత్ర ఆదివారం పారవోలులో ప్రారంభించనున్నట్లు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్, సమరతా సేవా ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. శనివారం వెంకటగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతివ్యక్తిలోనూ ధర్మనిష్టను జాగృతం చేసేందుకు సంపూర్ణ గ్రామ దేవాలయ సందర్శన రథయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు మండలంలోని పలు గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆదివారం సాయంత్రం వెంకటగిరి ఆర్‌వీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో సాయంత్రం బహిరంగసభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

పరిశ్రమలు స్థాపించేవారికి ప్రోత్సాహం

• కలెక్టర్ ముత్యాలరాజు



అధికారులతో పరిశ్రమల స్థాపనపై సమీక్షిస్తున్న కలెక్టర్

నెల్లూరు(అర్బన్): జిల్లాలో పరిశ్రమలు స్థాపించాలనుకునే ఔత్సాహికులకు తగిన ప్రోత్సాహకాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ముత్యాలరాజు ఆదేశించారు. ఈ మేరకు ఆయన అధికారులతో తన బంగ్లాలో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి త్వరితగతిన భూమిని అప్పగించాలన్నారు. ఇఫ్కో లోని గమేసా పరిశ్రమకు సంబంధించి పంచాయతీ అనుమతులను పూర్తి చేయాలని కోరారు. కేసుల పరిష్కారానికి కౌంటర్ ఫైలు సకాలంలో చేయాలన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం బి.శ్రీనివాసులు, జెడ్‌ఎం వెంకటేశ్వర్లు, ఏడీ మురళీ, పొల్యూషన్ కంట్రోలు బోర్డు ఈఈ ప్రమోద్‌కుమార్, జిల్లా ఫైర్ అధికారి జ్ఞానసుందరం, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మోహన్‌బాబు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 24 ఫిర్యాదులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు శనివారం కలెక్టర్ ముత్యాలరాజు తన బంగ్లాలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు 24 ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ శాఖ నుంచి 11 మంది ఉద్యోగులు, పంచాయతీరాజ్‌శాఖ నుంచి 3, విద్యాశాఖ నుంచి, సోమశిల ప్రాజెక్ట్ శాఖ, జిల్లా పరిషత్ నుంచి రెండేసి చొప్పున ఫిర్యాదులు అందాయి. బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, ఐసీడీఎస్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుంచి ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి. కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్న వాటిని తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. డీఆర్వో వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్స్‌ను సద్వినియోగం చేసుకోండి

• రాష్ట్ర కో–ఆర్డినేటర్ శైలజాలక్ష్మి



ఓపెన్ పాఠశాలల మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఆత్మకూరురూరల్: ఎలాంటి విద్యార్హత లేకున్నా 14 ఏళ్లు నిండిన వారు పదో తరగతి ఆపై వారు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ పాఠశాలల రాష్ట్ర కో–ఆర్డినేటర్ శైలజాలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని షిర్డీ సాయిరాం కళాశాలలో ఆమె శనివారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 56 స్టడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. అవసరమైన వారికి మరిన్ని స్టడీ సెంటర్లను మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 14 ఏళ్లు నిండిన వారు పదో తరగతి పరీక్షకు హాజరయ్యేందుకు, పాసైన అనంతరం ఒక ఏడాది విరామం తరువాత ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలకు హాజరయ్యేందుకు అర్హత సాధిస్తారన్నారు. ఈ రెండు పరీక్షలు రెగ్యులర్ 10, ఇంటర్ పరీక్షలతో సమానమని, ఉన్నత చదువులు చదివేందుకు, ఉద్యోగాల్లో చేరేందుకు ఓపెన్ పరీక్షలు మంచి అవకాశమన్నారు. గత ఏడాది జిల్లా వ్యాప్తంగా ఆరు వేల మంది విద్యార్థులు ఓపెన్ పరీక్షలు రాశారని తెలిపారు. ఈ ఏడాది తొమ్మిి వేల మంది పరీక్షలు రాసేలా ఆయా స్టడీ సెంటర్ల నిర్వాహకులు కృషి చేయాలని ఆమె కోరారు. చిన్న ఉద్యోగాలు చేస్తూ ప్రమోషన్లు పొందేందుకు ఆటో డ్రైవర్లు బ్యాడ్జీ, హెవీ లైసెన్సులు పొందేందుకు విద్యార్హత తప్పనిసరి అని, అలాంటి వారికి ఓపెన్ పాఠశాలలు ఎంతో ఉపయోగమని తెలిపారు. పదో తరగతికి రూ.1400, ఇంటర్మీడియట్‌కు రూ.1600 ఫీజుతో పరీక్షలు రాసేందుకు అవకాశం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాయితీ సౌకర్యం ఉందని తెలిపారు. ప్రతి ఏటా మార్చి, సెప్టెంబర్ నెలల్లో రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఓపెన్ పాఠశాలల, కళాశాలల విద్యార్థుల మెటీరియల్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ ఎల్‌సీ రమణారెడ్డి, ఓపెన్ పాఠశాలల నిర్వాహకులు కేతా వేణుగోపాల్‌రెడ్డి, కెఎన్ రాజు, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ట్రెయిన్ కాదు.. ట్రాలీ

హైవేపై వెళుతున్న భారీ వాహనం



మనుబోలు మండల పరిధిలోని జాతీయ రహదారిపై శనివారం వెళ్లిన ఓ భారీ వాహనాన్ని జనం ఆశ్చర్యంగా చూశారు. చెన్నై నుంచి కృష్ణపట్నం వెళుతున్న ట్రాలీ వాహనానికి 100కు పైగా చక్రాలు ఉన్నాయి. సుమారు 150 మీటర్లకు పైగా పొడవు ఉండటంతో మలుపుల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. –మనుబోలు

తిరుపతి ఎంపీ తలపెట్టిన ధర్నా వాయిదా



ఉదయ్‌శేఖర్‌రెడ్డి

వాకాడు: దుగరాజపట్నం పోర్టు సాధన కోసం ఈ నెల 22వ తేదీన తిరుపతి ఎంపీ వెలగపల్లి వరప్రసాద్‌రావు తలపెట్టిన ధర్నా కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామంలోని పోలేరమ్మ గుడి వద్ద పార్టీలకతీతంగా పోర్టు సాధనకు ఎంపీ వరప్రసాద్‌రావు తలపెట్టిన ధర్నా కార్యక్రమం నంద్యాల ఉప ఎన్నికల కారణంగా తాత్కాలికంగా వాయిదా వేసినట్లు చెప్పారు. త్వరలోనే తేదీ ఖరారు చేస్తామని తెలిపారు. ఈయన వెంట పల్లంపర్తి గోపాల్ రెడ్డి, చెన్నారెడ్డి బాబురెడ్డి, పోకల దుష్యంతయ్యశెట్టి, పెళ్లూరు కోటేశ్వరరెడ్డి, కుంబాల మస్తానయ్య ఉన్నారు.



గూడ్స్ షెడ్ జీవితం

చెక్క పగిలి కాళ్లు విరిగిపోవచ్చు. వ్యాగన్లోకి వెళ్లే సమయంలో అదుపుతప్పి పడిపోతే ప్రమాదం సంభవించవచ్చు. వెన్నుపూస జారిపోయే ప్రమాదం ఉంటుంది. 42 బాక్స్‌ల గూడ్స్‌లో తొమ్మిది గంటల వ్యవధిలో 52,500 బస్తాలను లోడింగ్ చేయాలి. 58 బాక్స్‌ల జంబో వ్యాగన్లో అయితే 10 గంటల వ్యవధిలో 72 వేల బస్తాలను లోడ్ చేయాలి. ఈ క్రమంలో ఎముకలు విరిగిపోతాయి. తాగడానికి సురక్షిత నీరు.. రాత్రి వేళ పూర్తిస్థాయి వెలుగూ ఉండదు. గ్యాస్‌లైట్లతోనే బస్తాలు దించడం, ఎక్కించడం చేయాలి. ఏడాదిలో సగం రోజులు మాత్రమే పని ఉంటుంది. ఇది తప్ప వేరే పని చేయలేని స్థితిలో హమాలీలు ఉంటారు.

కోవూరులో హమాలీల జీవితం ఉదయం ఏడున్నరకు ప్రారంభమవుతుంది. ఎరువులు, బియ్యం, పంచదార ఎగుమతి, దిగుమతులు ఇక్కడ జరుగుతాయి. గూడ్స్ నుంచి బస్తాలు దిగుమతి చేయడం, ఎగుమతి చేయడం యంత్రంలాంటి పరుగుతో చేయాలి. పరుగులో పట్టు తప్పవచ్చు. క్వింటాల్ బరువున్న బస్తాను భుజానకెత్తుకొని.. ఊపిరి బిగబట్టి 12 అడుగుల ఎత్తు పైకి మోసుకెళ్లాలి. లారీల్లో సరుకు వేసే సమయంలో

ఏసీ గోదాముల్లో ఎంతో కష్టం



మార్కెట్లలో పనిచేయడం ఒక ఎత్తు.. రైస్ మిల్లుల్లో పనిచేయడం మరో ఎత్తు. కానీ ఏసీ గోదాముల్లో పనిచేసే హమాలీల పరిస్థితే వేరే రకంగా ఉంటుంది. నిత్యం వణికించే చలిలో.. బయట వెచ్చటి వాతావరణంలో పనిచేయాలి. వాహనంలో సరుకును ఎక్కించి.. దింపడం సులువు కాదు. బెడ్స్ మాదిరిగా ఉండే ఖానాల్లోకి సరుకును పట్టుకొని ఎక్కాలి. వణికించే శీతల గిడ్డంగిలో సరుకు మోస్తూ కొన్ని సందర్భాల్లో నిరీక్షించాలి. రక్త సరఫరాలో తేడా వస్తే వెంటనే అనారోగ్యం బారినపడే పరిస్థితి ఉంటుంది. 20 ఏళ్ల వయస్సున్న హమాలీలు మాత్రమే ఇక్కడ పనిచేయాలి. పదేళ్లకు మించి ఇలాంటి ఏసీ గోదాముల్లో పనిచేయలేని పరిస్థితి హమాలీలది.



హమాలీ...

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): .

ధాన్యం బస్తా.. ఉల్లిపాయ మూటలు.. వంకాయ బుట్టలు.. అరటిగెలలు.. పంచదార, బియ్యం, ఎరువులు, చింతపండు, అపరాలు, పండ్లు వంటి వాటిని వాహనం నుంచి కిందికి దింపాల న్నా.. ఎక్కించాలన్నా వెంటనే గుర్తొచ్చేది హమాలీ, జట్టు కార్మికులే. వ్యాపారం, వాణిజ్యం, రవాణాలో ఎగుమతి, దిగుమతులు ఏది చూసినా కనిపించే శ్రమజీవులు వీరే. బరువులు ఎత్తాలన్నా, దింపాలన్నా.. నిత్య బతుకు పోరు సాగించే హమాలీలు ఉండాల్సిందే. గూడ్స్ చక్రాలు కదలాలన్నా, లారీ చక్రాలు రయ్ మని పరుగులు తీయాలన్నా.. హమాలీ అడుగులు వడివడిగా పడాల్సిందే. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది హమాలీలు ఎగుమతి, దిగుమతి కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్నారు. ఇంత కష్టపడ్డా.. సాయంత్రం వేళ ఇంటికి తీసుకెళ్లేది వందల్లోనే ఉం టుంది. పని ఉంటేనే బువ్వ దక్కేది. కీళ్లరిగేలా ముం దుకు సాగితేనే నాలుగు మెతుకులు లోపలికి వెళ్లేది. ఒంట్లో సత్తువ ఉంటేనే జీవన పోరు.

బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో ఇలా..



నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల నుంచి సరుకును దింపుతున్న కూలీలు

ప్రయాణమంటే బ్యాగులు మోసుకెళ్లడానికి అల్లాడిపోతాం. అయితే హమాలీల బతుకంతా బరువులు మోయడానికే అంకితం. లగేజీ మోసేందుకు రూ.20 అడిగితే రూ.10 తీసుకోమని బేరాలాడతాం. వ్యవసాయం గిట్టుబాటు కాని రోజుల్లో గత తరానికి చెందిన మెట్టప్రాంత ప్రజలు ప్రయాణ సదుపాయాలు ఉండే ప్రాంతాల్లో పోర్టర్లుగా స్థిరపడ్డారు. ఆ తరం గడిచిపోయింది. వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రస్తుతం పోర్టర్లు బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో బరువులను మోస్తూ భారంగా బతుకు బండిని నెట్టుకొస్తున్నారు. నాన్నో.. చిన్నాన్నో.. మామో మొత్తమ్మీద బంధువుల వద్ద నుంచి వచ్చిన వారసత్వపు లైసెన్స్ బిళ్ల వారిని లైసెన్స్‌డ్ పోర్టర్‌గా గుర్తింపునిచ్చింది. ఏటా వాటి రెన్యూవల్ మాత్రమే జరుగుతుంటుంది. అంతకు మించి వారికి ఎలాంటి అదనపు సౌకర్యాలు లైసెన్స్ వల్ల వచ్చేదిలేదు. ఉద్యోగుల్లా పీఎఫ్, ఈఎస్ఐ, టీఏ, ఆరోగ్య భద్రత కూడా ఉండదు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, మార్కెట్లలో 24 గంటలు బరువులు మోయడమే వీరి పని. లోడింగ్, అన్‌లోడింగ్‌తో నిరంతరం బిజీగా ఉంటారు. కష్టానికి తగ్గ ఫలితాన్ని పొందకపోయినా పనిమాత్రం ఆగదు. షిప్టుల ప్రకారం వీరు పనులు చేస్తుంటారు.

ఆదర్శం.. సోషలిజం

బయట ఎక్కడా కనబడని ఐక్యత హమాలీల్లో ఉంటుంది. ముఖ్యంగా పనిని పంచుకోవడంతో పాటు వచ్చిన డబ్బులను పంచుకోవడంలో వీరు అసలైన సమానత్వాన్ని చూపుతారు. విడివిడిగా బరువులను మోస్తే వచ్చిన పైకాన్ని హుండీల్లో వేస్తారు. ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేసిన వారు రాత్రివేళ, రాత్రి నుంచి ఉదయం వరకు పనిచేసిన వారు ఉదయం వేళ హుండీని తీసి లెక్కిస్తారు. ఎంత మంది ఉంటే అంతమంది సమానంగా పంచుకుంటారు. ఆరోగ్యం బాగలేకపోయినా డ్యూటీకి హాజరైతే చాలు వారికి సైతం వాటాను సమానంగా పంచుతారు. ఆ ఒక్క క్షణం వారు పడిన కష్టాన్ని మర్చిపోతారు.



నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో బస్తాలను మోసుకెళ్తున్న కూలీలు

సంపా అంతంతమాత్ర

జిల్లాలో దాదాపు ఐదు వేల హమాలీలు పోర్టర్లు ఉన్నారు. అధిక రద్దీ ఉన్న వేళ లోడింగ్, అన్‌లోడింగ్ ఎక్కువగా ఉన్న యంలో సగటున ఒక్కో కూలీకి రూ.300 నుంచి రూ.500 వరకు వస్తుంది నెలకు పోర్టర్ రూ.ఆరు నుంచి రూ.ఏడు వేల వ సంపాదించడం చాలా క బరువులు మోయడంక ప్రయాణికులు ఈ సత్య తెలుసుకోకపోవడం హ లీలకు బాధ కలిగిస్తోంది ప్రస్తుతం ఉన్న చక్రాల కేసులు, ట్రాలీల వల్ల త డబ్బులు రావడం లేదని హమాలీలు పేర్కొంటు





నో జాలీ

నడుం వంగాక, కీళ్ల నొప్పులు కుంగదీశాక హమాలీని పలకరించే వారుండరు. హమాలీలు, జట్టు కూలీలు అసంఘటిత కార్మికులుగా ఉండటమే శాపంగా మారింది. ఆరోగ్య బీమా అన్ని రోగాలకు వర్తించదు.ప్రమాద బీమా సొమ్ము వచ్చేది తనువు చాలిస్తేనే. ప్రభుత్వం వీరి సంక్షేమాన్ని ఏనాడో గాలి కొదిలేసింది. హమాలీల జీవన పోరాటాన్ని ఓసారి పరికిస్తే..

- నిత్యం బతుకు పోరాటం
- పని ఉంటేనే బువ్వ
- నడుం వంగాక చూసేవారేరీ
- అక్కరకు రాని ఆరోగ్య, ప్రమాద బీమా
- కీళ్లనొప్పులు, శ్వాసకోస వ్యాధులే నజరానా

బీమా ధీమా ఏదీ

ఆరోగ్య బీమా, ప్రమాద బీమా అనేది హమాలీలకు వర్తించడంలేదు. వ్యాపార సంఘాలు దయతలిస్తే ప్రమాదం జరిగితే సాయం అందుతుంది. లేకపోతే రోగం నయమనే విధంగా వీరి జీవనం ఉంది. రోజు వారీ కూలీలుగా ఉండే వీరికి ఆదాయ భద్రత లేదు. ఈఎస్‌ఐ సౌలభ్యం కలిగిన హమాలీలైనా మోకాలి, కీళ్ల నొప్పులు, మోకాళ్లలో జిగురు ఇంకిపోవడం వంటి సమస్యలకు వైద్య సదుపాయం లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్న బీమా పేరిట హమాలీలకు బీమా ఇస్తున్నా, వారికొచ్చే వ్యాధులకు ఇది అక్కరకు రావడంలేదు. అనారోగ్య కారణాలతో హమాలీ ఎవరైనా కాలం చేస్తే అతనిపై ఆధారపడ్డ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి. అసంఘటిత కార్మికులుగా హమాలీలతో ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి, దీని ద్వారా ప్రయోజనాలను వర్తింపజేయాలని దివంగత సీఎం వైఎస్సార్ యత్నం చేశారు. అయితే అమలుకాకుండానే ఆయన మరణించడంతో ఆశయం కార్యాచరణలోకి రాలేదు.

రోగాల ఉచ్చు

నిత్యం బతుకు పోరుచేసే హమాలీలు పనిచేసే చోట ఉన్న పరిస్థితుల కారణంగా వారిచుట్టూ రోగాల ఉచ్చు బిగుసుకుంటోంది. రైల్వే గూడ్స్ షెడ్లలో పనిచేసే హమాలీలను ప్రధానంగా కీళ్లనొప్పులు పట్టిపీడిస్తుంటాయి. మోకాలి చిప్పల్లో జిగురు ఇంకిపోయి కాలు కదపలేని పరిస్థితి వస్తుంది. బస్తాలు మోసే వారికి భుజాలు అరిగిపోతాయి. కూరగాయల బుట్టలు, బోరువా బస్తాలు మోసే హమాలీలకు మెడ సంబంధిత వ్యాధులు వస్తుంటాయి. 2014 వరకు వంద కిలోల బస్తాలను హమాలీలు మోయాల్సి వచ్చేది. ఆంక్షల నేపథ్యంలో 50 కిలోల బస్తాలు వచ్చాయి. రైస్ మిల్లులు, గూడ్స్ షెడ్ , ఏసీ గోదాముల్లో పనిచేసే హమాలీలకు శ్వాసకోశ వ్యాధులు, ఉబ్బసం, అలర్జీలు వస్తుంటాయి.

చట్టాలు చట్టు బండలు

ఒక యాజమాన్యం కింద కాకుండా పని ఎక్కడ ఉంటే అక్కడ పనిచేసే హమాలీలు, జట్టు కార్మికులకు కనీస వేతనం, ఈపీఎఫ్, ఈఎస్‌ఐ వర్తింపజేసే విధంగా దేశవ్యాప్తంగా పార్లమెంట్ ద్వారా చట్టం తేవాలని కార్మిక సంఘాల తరపున గతంలో ప్రయత్నాలు జరిగినా, అది కార్యరూపం దాల్చలేదు. మరోవైపు పనిచేసే ప్రాంతంలో హమాలీలు ఎంత మంది ఉన్నా సాయంత్రానికి వచ్చిన సొమ్మును సమానంగా పంచుకొనే శ్రమ సమాన జీవన పద్ధతి ఉండటం వీరికి కాస్త ఊరట. ఒకరు ఎక్కువ బస్తాలు మోసినా, ఒకరు తక్కువ బస్తాలు మోసినా వచ్చిన దాన్ని అందరూ సమానంగా పంచుకొని జట్టు కార్మికులుగా మసలుతుంటారు.

లైసెన్స్ మాత్రమే ఉంది



తాతల తరం నుంచి ఈ వృత్తిలోనే కొనసాగుతున్నాం. లైసెన్స్ గుర్తింపు మాత్రమే ఉంది. ప్రభుత్వం నుంచి మరే సౌకర్యాల్లేవు. పనిచేసిన రోజు డబ్బులు. చాలీచాలని సంపాదనతో కుటుంబాలు గడవడమే కష్టంగా ఉంది. ఏదో ఒక విధంగా ప్రభుత్వం ఆదుకోవాలి. మార్కెట్‌పైనే ఆధారపడ్డ హమాలీలకు గతంలో మాదిరిగా పని ఉండటంలేదు. వ్యాపార వికేంద్రీకరణతో ఇక్కడికి వచ్చే సరుకులు తగ్గాయి. 40 శాతం లోడింగ్, అన్‌లోడింగ్ పడిపోయాయి. గ్యాస్ట్రిక్ వంటి సమస్యతో పాటు నిద్రలేక కొత్తరకం అనారోగ్యం హమాలీలను వెంటాడుతోంది. హమాలీల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. **– వెంకటస్వామి, మేస్త్రి**

పట్టించుకునేవారు లేరు



24 గంటలు పనిచేసే వారి పూటగడవడం కష్టమవుతోంది. మారుతున్న జీవన విధానంలో వారికి పనులు అంతంతమాత్రంగానే దొరుకుతున్నాయి. కనీసం ఆరోగ్యభద్రతైన కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రమాద, ఆరోగ్య బీమా అందజేయాలి. హమాలీల కుటుంబాల్లోని పిల్లల విద్యావసరాలను తీర్చాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను హమాలీల కోసం ప్రత్యేకంగా వర్తింపజేయాలి. రోగాలబారిన హమాలీలు పడితే ప్రత్యేకంగా వారికి వైద్యసాయం అందించాలి. హమాలీలకు, జట్టు కార్మికులకు కనీస వేతనం అమలుచేసి ఈపీఎఫ్, ఈఎస్‌ఐను వర్తింపజేయాలి.

– అజయ్‌కుమార్, అధ్యక్షుడు, నెల్లూరు సీఐటీయూ



నెల్లూరులో బస్తాలను మోసుకెళ్తున్న కూలీలు



నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సరుకులను తరలిస్తున్న హమాలీలు

BIRTHDAY GREETINGS





■ INDIA'S Leading Fire & Safety Institute Courses Offered Dip, MBA, BSC, & IOSH with 100% Placement Assistance. Cont: 99899 06206, Courses are certified by UGC AICTE. e-Mail: Nellore@nifsindia.com [NA-3619]

■DDE; BA, B.Com, B.Sc, BBA, BCA, BLISC, MA(All), M.Sc(All), M.Com, MCA, MBA, MLISC కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్న వి. SVR కాలేజ్, చాకలివీధి, Nlr. 88853 36491. [NA-9688]

■ANM చదివిన వారికి అద్భుత అవకాశం. వివరాలకు సంప్రదించండి. సెల్: 98852 37101. [NA-7202]

ADMISSIONS

■మా డైట్ కళాశాలలో 2016 – 2018 మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. 2 సం॥ల ఫీజు 30,000/-. వివరాలకు సంప్రదించండి: 9494346089, 9246421544 [N-878368]

COMPUTER EDUCATION

■కంప్యూటర్ శిక్షణ: కేవలం 45రోజుల్లో నేర్చుకొని ఉద్యోగంపొందవచ్చును.కోర్సు:ఆఫీస్‌అసిస్టెంట్స్, GST Tally హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్, తెలుగు టైపింగ్ DTP. Ph: 88013 06394. [N-878177]

DIRECT FINAL YEAR

■ఒకే సం॥ 10th, Inter & B.A, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Diploma, B.Tech, Eligible for Govt Jobs శ్రీభారతి స్టడీ సెంటర్, నెల్లూరు – గూడూరు. 94415 53070. [N-847550]

■10th, Inter, B.A, B.Com, B.Sc, BBA, BCA, MA, M.Com, MBA, MCA, Diploma, B.Tech. RIPS, చాకలి వీధి, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి: సెల్: 80080 10144. [NA-3620]

COACHING

■Banks, Groups, పోటీ పరీక్షలకు Arithmetic & Reasoning, 1st క్లాస్ to డిగ్రీ వరకు Maths Home Tution చెప్పబడును. 86864 49720, 94945 04094. [NA-7205]

HOME TUTIONS

■SREE HAASA Home Tuitions: Rank Guaranteed, real worthful coaching for IIT-JEE, NEET & 4th to 10th by Senior expert faculty. Contact: Cell: 7732066630 [NA-9687]

■శ్రీచరణ్ ఐఐటి అకాడమి 1 to X, Inter, E.M, JEE, Eamcet, Neet ఇంజనీరింగ్ సబ్జెక్ట్‌లకు మీ ఇంటివద్ద/ మా వద్ద సీనియర్లచే ర్యాంక్ గ్యారెంటీతో కూడిన శిక్షణ. సెల్: 99635 18004. [N-878223]

SPOKEN ENGLISH

■Vivek Spoken English: ABCD లు రాకపోయిన ఇంగ్లీష్ నేర్పించబడును. అనర్గళంగా మాట్లాడించబడును. 1 సం॥ 5000/-. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి. 72074 71206. [NA-7014]



PACKERS & MOVERS

■ SRR Packers & Movers, House / Office Shifting...? Packing & Move to all over India. Lorry Parcel Service available. Cell : 95734 44666, 88974 44666, 0861-2355533. [NA-7012]

■ Sri Sai Thirumala Packers & Movers : Mini Lorry Suppliers, Specialist in House Hold Articles. Packing & Shifting 100% Care. Ramalingapuram, Nellore. Cell:95509 93612 [NA-7011]



■బాలాజీ నగర్, ఎ.సి. నగర్, చిల్డ్రన్స్ పార్క్, మైపాడు రోడ్, ధనలక్ష్మీపురం, ఏరియాలో ప్లాట్లు అమ్మబడును / కొనబడును. వివరాలకు సంప్ర: 99121 58547. [N-878381]

■20లక్షలకే ఇల్లుకలదు.బి.వి.నగర్‌నందు18 అం॥ తూర్పుఫేస్ ఖాళీస్థలం మరియు 11 అం॥ స్థలము కలవు.మీరుకోరినఏరియాలోకోరినధరలలో ఇల్లు, ప్లాట్లు కలవు. 72070 00444, 89777 91977. [N-878303]

■శశికిరణ్‌ఏజెన్సీస్.నెల్లూరు సిటి రు.31/2/ 7/10 /18 లక్షల షాపు రూములు రు 20/22/25/30 లక్షల అపార్ట్‌మెంట్లు 35/50/ 75/11/2 కోటి బిల్డింగులు రు.5/8/10 లక్షల పొలాలు. 9347117780 [N-614700]

■పుణ్య స్థలము అయిన కసుమూరు గిరిజనవాడ నందు ప్రభుత్వంచే హౌస్ ప్లాట్స్ అనుగుణంగా ఉన్నవని పేర్కొనుచూ ఎకరం 1కి 29,04,000/- ధర ప్రభుత్వంచే నిర్ణయింపబడిన సర్వే నెంబర్లు 4/1, 4/2, 4/3 మరియు 5/2 లలో 7 ఎకరముల పక్కా పట్టా అయిన పొలము డెవలప్‌మెంట్‌కు లేదా అమ్మబడును. ఆసక్తికల్గిన వారు వివరాలకు సంప్రదించండి : 99484 51878, 94935 41797. [NA-7164]

FLAT FOR SALE

■(3Bedroom Flat, 1400Sft) Flat-5B, Pinakini Residency, Ramamurthy Nagar, 4th Main. Contact: 88864 99629. [N-878167]

■పొదలకూరు రోడ్డు, పద్మావతి సెంటర్‌లో ఓం శ్రీ వెంకయ్య స్వామి ఇ-హోమ్ నందు 738 Sqft. ఫ్లాట్: 302, సింగిల్ BR, కబోర్డ్, కారు పార్కింగ్‌తో ఫ్లాట్ అమ్మబడును. 9989210100 [N-878365]

■మాగుంట లే అవుట్ పాత ఎ.సి.ఎస్ ఆఫీసు వెనుక సరస్వతి నగర్ మెయిన్‌రోడ్ 4వ ఫ్లోర్ 986 Sft 2BHK ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: 88859 77888. [NA-061]

■ఆత్మకూరు బస్టాండ్ దగ్గర గల అపార్ట్‌మెంట్ నందు 2వ ఫ్లోరులో 1460 Sqft 201 ప్లాటు వెస్ట్‌ఫేసింగ్ డబుల్‌రూమ్ 1st Class Work తో ఫుల్ ఫర్నిష్డ్ అయిన ప్లాటు అమ్మబడును. సంప్ర: 77804 73748. [NA-1214]

BUILDING CONSTRUCTIONS

■పాత బిల్డింగ్‌లు కాంట్రాక్ట్ పద్ధతిన పగలు కొట్టెదము. మా వద్ద టేకు దంతులు, షట్టర్లు, షెడ్డుకు ఉపయోగించి ఇనుప ట్రస్‌లు, టేకు ర్యాక్స్ కలవు. సంప్రదించండి: 9849815646. [NA-7162]

■బిస్మిల్లా గ్రౌటింగ్ వర్క్స్ : వాటర్ ట్యాంక్, స్లాబ్స్ సీలింగ్స్,బాత్‌రూములు,లీకేజీ,సిమెంట్,ఐరన్‌రేకులకుతారుపట్టవర్క్స్,పక్కాగావాటర్‌ప్రూపింగ్‌వర్క్స్ ,చెదలుమందు,పెస్ట్‌కంట్రోలు,పాతబిల్డింగ్‌లురీమోడలింగ్&ప్లాస్టింగ్ వర్క్స్,మార్బుల్స్,హాండ్ పాలిష్ &పెయింటింగ్‌వర్క్స్‌చేయబడును.9966049735. [N-878382]

HOUSE FOR SALE

■ House in Kavali Land 33 Ankanams 3700 Sq.ft. Built up Area. Ideal for Hospital, Shops-cum Residence. genuine Parties. 7382074780 [H-618920]

■నాయుడుపేట పిచ్చిరెడ్డి తోపు BMR లే అవుట్ నందు నారాయణ స్కూల్ దక్షిణమున 4 ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. సెల్: 98859 77237, 85230 69427. [NA-7197]

■నెల్లూరు, ట్రంకు రోడ్డు దగ్గరలో 71/2 అం॥ పాత ఇల్లు మరియు నెలకు 60,000/- వరకు బాడుగలు వచ్చు ఇల్లు అమ్మబడును. సంప్రదించండి: 9849409637 [NA-7010]

■నెల్లూరు ట్రంకు రోడ్డు చందన బ్రదర్స్ వరుసలో కమర్షియల్ మెయిన్‌రోడ్డుకి తూర్పు ఫేస్ 3వ ఫ్లోర్ 15 అం॥ కట్టుబడితో పూర్తి ఇంటీరియర్స్‌తో కలిపి అం॥ రేటు రూ.1,55,000/- వివరాలకు సంప్ర : 94927 08070, 86883 32288. [NA-7206]

■చినపడుగుపాడులో 10 అం॥ మిద్దె ఇల్లు మరియు 9 1/2 రేకుల ఇల్లు చింతాలమ్మగుడి దగ్గర సింగల్ బెడ్‌రూమ్ ప్లాట్లు అమ్మబడును. లేదా లీజుకు ఇవ్వబడును. సంప్ర: 77803 51164. [N-878376]

■నెల్లూరు, పొదలకూరురోడ్డు,తెలుగు గంగ క్వార్టర్స్ దగ్గర గాదం రోశయ్య నగర్‌లో 15 అం॥ స్థలంలో 27 అం॥ అధునాతనంగా కట్టిన 2 ఫ్లోర్స్ నార్త్‌ఫేస్ కొత్తలగ్జరీ ఇల్లు అమ్మకం. సంప్ర: 97030 10777. [NA-461]

PLOT FOR SALE

■చిల్డ్రన్స్ పార్క్, సింహపురి హాస్పిటల్ వెనుక ఇళ్ళ మధ్యకొని అనువైన ప్లాట్లు కలవు అం॥ 54 వేలు, విపిఆర్ కళ్యాణ మండపం వెనుక అం॥ 24 వేలకే మీ సొంతం స్పాట్ రిజిస్ట్రేషన్ 90102 13107. [N-878249]

■అం॥ 35000లకే నెల్లూరు కార్పొరేషన్‌లో ఇల్లు కట్టుకొనుటకు 20 అడు॥లలో త్రాగు నీరు, తారు రోడ్లతో DTCP ప్లాట్లు 75% బ్యాంక్‌లోన్‌తో Rtd. Govt.ఉద్యోగులకు రాయితీ. 7660000348 [NA-6496]

COMPUTERS



■1,50,000/- లకే NH-5 దగ్గర Nuda లో అక్షర స్కూల్, NIMH కాలేజ్ దగ్గర ఫాం హౌస్‌లు, ఇళ్ళకు అనువైన 10, 15, 25 అం॥ ప్లాట్స్ కలవు. సంప్ర: 99630 01803. [NA-7141]

■25% డిస్కౌంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ డాక్టర్స్, ఆఫీసర్స్‌కు మాత్రమే. NH5 మెయిన్‌రోడ్డుకు ఫాంహౌస్‌లకు, స్కూల్స్ ఇళ్ళకు అనువైన ప్లాట్స్, NUDA స్పాట్ రి॥తో కలవు. సెల్: 83095 88817. [NA-7198]

■అపోలో హాస్పిటల్ దగ్గర హరనాథపురం దగ్గర దక్షిణ, తూర్పు 40 – 60 అడుగుల రోడ్డు గల ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 83091 59596. [N-878377]

■నెల్లూరులోని అయ్యప్ప ట్రేడర్స్ లేఅవుట్ ఉత్తరపు ఫేసింగ్ గల 80 అం॥ స్థలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 0861-2302060, 9949532834. [N-878369]

■నెల్లూరు,వెంకటాచలం,కసుమూరు,పొదలకూరు 4 లైన్ల రింగ్ రోడ్డుకి ఆనుకొని క్రికెట్ స్టేడియం, నగరవనం, సినీ స్టూడియో, ఇండస్ట్రీయల్ పార్క్ దగ్గర 1,50 వేలకే ప్లాట్JMR. Ph: 76619 29417 [NA-7178]

■ఆత్మకూర్ బస్టాండ్ నుండి 6కి.మీ. దూరంలో 4 రోడ్ల జంక్షన్‌కు, నరుకూరు సెంటర్ గేటెడ్ కమ్యూనిటీ డిటిసిపి అప్రూవ్డ్ అనుకూలమైన ధరలో. 80% బ్యాంక్ లోన్. 8008615946. [NA-7180]

■కొవ్వూరు నుండి పాటూరు మధ్య డిటిసిపి లేఅవుట్ నందు ఇళ్ళ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: జె.పి.ఎం. డెవలపర్స్, నెల్లూరు. 8985582342, 9985885801 [NA-7189]

■నెల్లూరు, వేదాయపాళెం, శ్రీలక్ష్మీ వెంకటరమణ కళ్యాణ మండపం, జిఎన్‌టి రోడ్డుకి 4వ ప్లాటు, దక్షిణం ఫేస్ 44 అం॥లు ప్లాటు అమ్మబడును. ఫోన్: 9849413202. [NA-6957]

■నెల్లూరు చిల్డ్రన్స్‌పార్క్ మెయిన్ రోడ్డు "పావని పినాకిల్" అపార్టుమెంట్ నందు జి7, 406, 511 ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి: 92479 27971. [NA-7199]

■ DTCP అప్రూవ్డ్ న్యూ లే అవుట్ రెడ్ హిల్స్/ ఆరణి బజార్ రోడ్, తెలుగు కాలనీ వద్ద, 600-2400 Sft. ఆఫర్ రేటు, 70% బ్యాంక్ లోను. ఫోన్: 9176659235. [H-785932]

■నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 80 అం॥ ప్లాట్లు అమ్మబడును. తూర్పు ఫేసింగ్ ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మబడును. 80 అం॥లో 30 అం॥లు అయిన, 50 అం॥ అయిన ఇవ్వబడును. 95736 02691. [NA-7200]

FOR SALE

■ Restaurant For Sale. Andhra Mirchi Family Restaurant in Tirupati. Adress: D.R Mahal Road, Nearby Bus Stand & Railway station.✆ 9010500017. [T-402]

SHOP FOR SALE

■శెట్టిగుంటరోడ్ వెంగమాంబ సెంటర్‌లోని 4 అం॥ ల 10 చ॥అ॥లు గల షాపు అమ్మబడును. ఆఫీసులకు, షాపులకు అనువైనది అమ్మబడును. 95530 95540, 90597 25536. [N-0000]

RENT / LEASE

■ పొదలకూరు రోడ్ సారాయి అంగడి సెంటర్ మెయిన్‌రోడ్ 100 అంకణాలు G+4 కమర్షియల్ స్థలం LEASE/RENT షాపింగ్ మాల్స్, విద్యా సంస్థలు, బ్యాంక్స్, హాస్పిటల్‌కి అనుకూలంగా కన్‌స్ట్రక్షన్ చేయబడును. 9652910043 [H-691101]

■నరుకూరు సెంటర్‌లో 12000 Sft కల్గిన ప్రహరీతో ఉన్న స్థలం ఫంక్షన్‌లకు, గోడౌన్స్‌కు, స్కూల్స్‌కి అనువైన స్థలం లీజుకు ఇవ్వబడును. 94406 75051, 95157 57807. [N-878221]

■రామ్మూర్తినగర్ జి.బి.పి కళ్యాణ మండపం దగ్గర నూతన సృజన అపార్టుమెంట్ నందు 2 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ కారు పార్కింగ్‌తో అమ్మబడును / అద్దెకు ఇవ్వబడును. 9502567993. [NA-7160]

RE-WANTED

■WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

TO-LET

■బుచ్చిరెడ్డిపాళెం, హరివిల్లు లే అవుట్ గ్రూప్ హౌస్‌లో అన్ని వసతులతో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు బాడుగకు కలదు. సెల్: 94944 09066. [N-847545]

■వనంతోపు శివాలయం ఎదురుగా 2వఫ్లోర్‌నందు సింగిల్ బెడ్‌రూమ్ ఇల్లు బ్యాచిలర్స్‌కు అద్దెకు ఇవ్వబడును. 96189 26010, 91601 87432. [NA-7087]

■నెల్లూరు బి.వి.నగర్ విశ్వసాయి జూ॥ కాలేజి ఎదురు వీధి, సెంట్రల్ బ్యాంక్ వెనుక 1400 Sft బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్) ఉత్తరం ఫేసింగ్ బాడుగకు ఇవ్వబడును. 98854 64767. [N-878380]

■నారాయణ, మినీబైపాస్ ఎదురువీధి, ఉత్తరం ఫేసింగ్ ఇండిజువల్ హౌసెస్ బాడుగకు కలవు. బడుగ 5000/- మరియు 3500/- సంప్ర: 94407 21288, 95020 42328. [N-878379]

■విఆర్ కాలేజ్ దగ్గర చాకలవీధి, వేపచెట్టు గుడికి దక్షిణబాగం మొదటి అంతస్తులో ఇల్లు బాడుగకు కలదు. సంప్ర: 90005 89505, 94418 54730. [N-878171]

■దర్గామిట్ట LIC ఆఫీసు ఎదురుగా CCS Nagar, Sorada Apartment లో F.No. 303, 2 BHK, 1600 Sft గల ఇల్లు బాడుగకు కలదు. సంప్ర: 97019 19804, 0861-2332052 [N-614687]

■నెల్లూరు, చిల్డ్రన్స్ పార్క్ దగ్గర వెంకటేశ్వర నిలయం అపార్ట్‌మెంట్‌లో 2BHK, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర 1 & 2BHK ఇళ్ళు బాడుగకు. 9440277315, 9642321033. [NA-453]

■నెల్లూరు పొగతోట నందు విశాలమైన భవనములు ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ఆఫీసులకు, మెడికల్ షాపుకు అద్దెకు కలదు. 9032363935, 9493185947. [NA-7004]





■నెల్లూరు రామ్‌నగర్ వేమాలశెట్టిభావిదగ్గర టిటిడి కళ్యాణమండపం ఎదురువీధి చివరన ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును లేదా బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 91003 12552. [NA-88]

■చిన్నబజారు మెయిన్ రోడ్డులో ముత్తూట్ ఫైనాన్స్ మిద్దెపైన 2వ ఫ్లోర్‌లో 4 రూమ్స్ గల పెద్ద ఇల్లు బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి: 99591 39240. [NA-6963]

■నెల్లూరు సిటీ బ్యాంక్‌కాలనీ మినిబైపాస్ దగ్గర, నారాయణ హైస్కూలుకు అతి దగ్గరలో సింగిల్ బెడ్‌రూమ్ అన్ని వసతులతో అద్దెకు కలదు.సంప్ర: 99858 41398, 88860 86920. [NA-556]

■దర్గామిట్ట LIC ఆఫీసు ఎదురుగా మెడికల్ కాలేజీ దగ్గరలో CCS నగర్ నందు సింగిల్ బెడ్‌రూమ్ హౌస్ 24 గం॥లు నీటి సవతి కలిగినది అద్దెకు ఇవ్వబడును. 93477 31239. [NA-7207]

■A/C నగర్‌ఆటోస్టాండ్, బాష్యంస్కూల్ వద్ద వినాయక గుడి ఎదురువీధి పైన డబుల్ బెడ్‌రూం (అటాచ్డ్) 6500/-. సంప్రదించండి : 99859 42786. [NA-1217]

■నెల్లూరు టౌన్‌లో ఇల్లు, ఆఫీసులు, గోడౌన్స్, హోటల్స్, హాస్పిటల్స్, హాస్టల్స్ అద్దెకు కావాలన్నా/ ఇవ్వాలన్నా సంప్రదించండి: జి.ఎన్.రెంటల్స్ : 93939 88868. [NA-7208]

■SHR గెస్ట్‌హౌస్ : మినిబైపాస్ రోడ్, రామమూర్తి నగర్ 3వ మెయిన్ రోడ్డులో గల SHR గెస్ట్‌హౌస్ 4 బెడ్‌రూంలు, 2 హాళ్లు, డైనింగ్ ఏరియా, పార్కింగ్ ఏరియాతో వెనుకా ముందూ ఓపెన్ ప్లేస్‌తో అన్ని రకాల ఫంక్షన్లకు, మీటింగ్ లకు మరియు పార్టీలకు రోజువారీ/ నెలవారీ పద్ధతిన అందుబాటులో కలదు. సంప్ర: 88850 03260, 99495 56556. [NA-98]



మిగతా 11వ పేజీలో

10వ పేజీ తరువాయి



■శ్రియ బ్యూటీపార్లర్ – సరికొత్త రీతిలో అతి తక్కువ ధరలో మీ అందాన్ని మెరుగు పరుచుటకు ఇంటివద్దనే సర్వీసు అందించ గలము. సంప్ర: 91008 35981. [NA-016]

WANTED DEALERS

■LUMO GLOBAL BEVERAGES కంపెనీ యొక్క మినరల్ వాటర్ బాటిల్స్ కొరకు జిల్లాలోని అన్ని మండలాలకు డీలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 9533557701, 8121162646 [C-617212]

ASTROLOGY



■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయదొర, సిరిమల్లీ ఫ్లెక్స్ ప్రక్కన, నెల్లూరు ✆ 99599 23006 [B-0047]

■శ్రీ రాఘవేంద్ర జ్యోతిష్యాలయం. పవిత్ర క్షేత్రం కాశీలో వాక్కుసిద్ధి, మంత్రసిద్ధి పొందిన శ్రీ రాఘవేంద్ర సిద్ధాంతి గారు మీ బొటనవేలు, హస్తరేఖలు ద్వారా ఎటువంటి సమస్యలైనా శాశ్వత పరిష్కారం చూపబడును. శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, నెల్లూరు. 96522 26193. [NA-7181]

BUSINESS OFFER

■https://www.sundaykart.com/Franchise start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

■రోజుకు అధిక ఆదాయం సంపాదించుకోవచ్చు ముడిసరుకులు మేమే ఇస్తాం బైబ్యాక్ మేమే కొంటాం నో చార్జెస్ శ్రీ మాధ క్యాండిల్స్ సంప్ర: 7550173997, 7550173998 [C-885000]

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి – 91339 44326 & 91339 39826. [R-168]

■గణేష్ నాగకుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయుమిషన్‌లు కలవు. ముడి సరుకు మేమేఇస్తాం,తయారు అయినవి మేమే కొంటాం. నల్లచెరువు, 7వలైను, గుంటూరు. ✆95056 88898 [G-597340]

■GST Filing మరియు ఇతర సేవలతో కూడిన CDSL Approved GST Suvidha కేంద్రాలు. నెల్లూరు జిల్లా ఏరియాలవారీగా Franchise ఇవ్వబడును. 9121927315 [N-614698]

■కొత్త బిజినెస్ మిని సోలార్ ప్యానల్ ల్యాంప్ LED LIGHT అసెంబ్లీ వర్క్ చేస్తూ ఒకోక్క పీస్‌పై రూ.150 యువతి/ యువకులు కావలెను. సంప్ర: 906996 9425@12 [C-617246]

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ॥2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కోంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

■శ్రీ వాసవి కుటీర పరిశ్రమ: తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతి బొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008 [B-1682]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

FASHION DESIGNING

■విజేత కలెక్షన్స్‌లో శారీస్, డ్రస్ మెటీరియల్స్ గ్రాండ్ లుక్ నిచ్చే మగ్గం వర్క్స్ సరసమైన ధరలలో టైలరింగ్ మరియు మగ్గం వర్క్స్ 24 గం॥లలో అందించబడును. లెహంగాస్ & డిజైనర్ బ్లౌస్‌లు మా ప్రత్యేకత. నిర్ణయించిన చీరలపై 30% డిస్కౌంట్. SRK స్కూల్ ప్రక్కన, కార్పొరేషన్ బ్యాంక్ బిల్డింగ్, మాగుంట లేఅవుట్, నెల్లూరు. 9052059777, 9642767979. [N-878135]

HEALTH CARE



■మీ పిల్లలు చదువులో వెనుకబడి ఉన్నారా ! మానసిక సమస్యలతో బాధపడేవారికి ఇంటికి వచ్చి కౌన్సిలింగ్స్, థెరపి ఇవ్వబడును. స్నేహ కౌన్సిలింగ్. సంప్ర: 93466 07090. [N-878239]

■డా॥ వి.సునందకుమార్ రెడ్డి M.S.Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము కల ఉద్యోగస్థులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్ళ మార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పటల్ నందు ఉచితంగా చేయబడును. ఫోన్ : 7799810108. [P-2241]


MARRIAGE SERVICES



■కాలేషారెడ్డి మ్యారేజ్ లింక్స్ సాఫ్ట్‌వేర్ డాక్టర్లు మరియు 10 నుంచి 100 కోట్లు ఆస్తి ఉన్న బిజినెస్ సంబంధాలకు సంప్రదించండి : 90100 67289. [N-878384]



KENNELS



■K-9, Dog Training మా వద్ద పెంపుడు కుక్కలకు ట్రైనింగ్ Grooming మరియు హాస్టల్ వసతి కలదు. వివరాలకు : 91216 95057, 91216 95058. [NA-9676]

SOFTWARE DEVELOPMENT

■మ్యాటిరోమ్ని, హాస్పిటల్స్, కన్‌స్ట్రక్షన్స్, కోచింగ్ సెంటర్స్ మొ. Website Designing చేయించబడును. మ్యాటిరోమ్ని వెబ్‌సైట్ రూ. 25,000/-కే . ✆ 9246242227, www.meeramu.com [T-2658]

TOURS & TRAVELS

■తేది 6-9-17 కావేరీ పుష్కరాలకు నెల్లూరు నుండి రామేశ్వరం యాత్ర 7 రో॥ 15-9-17 యాత్ర 4 రో 21-9-17 యాత్ర 3 రో॥ ఉ॥ కాఫి, టిఫిన్, భోజనం వసతులతో 94406 91243. [N-878304]

■కావేరీనది పుష్కరాలు – రామేశ్వరం యాత్ర 14-9-17 రో॥ 12 క్షే॥ రూ.6300/– కొద్ది సీట్లు కలవు. షిర్డీ యాత్ర -8 రో॥ శ్రీ సరస్వతి ట్రావెల్స్. సంప్ర:99494 17238, 99497 97907. [N-878250]

■తేది -2/9 గోవాటూర్ 3రో.4,500/–, 10/9, 14/9,18/9కావేరి పుష్కరాలు3రో. 3,500/– (తమిళనాడు),18/9కావేరిపుష్కరాలు5రో. 5,500/– (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845980]

■కావేరి పుష్కర యాత్రలు (1) శ్రీరంగం త్రివేండ్రం రామేశ్వరం కన్యాకుమారి 8.9.17 తేదీ 6 రోజులు టిక్కెట్ 1 కి 5999/– (2) మైసూరు, ధర్మస్థల, శృం గేరి గోకర్ణం షిర్డీ కొల్హాపూర్, మహార్, (శక్తి పీటాలు) 5 జ్యోతిర్లింగ క్షేత్రాలు. 20.9.17 తేది 10 రోజులు టిక్కెట్ 1కి 10,999/– కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504. [NA-7083]



■Wanted Teachers for LKG, UKG, English Fluency is Must. B.V. Nagar Nellore. Cont: 91771 61737, 94901 52647. [NA-1216]

■We are looking for Experienced Web Designer in Java / PMP / Word Press. Attractive Remuneration will be given. Cell: 9396535599. [N-878246]

■Wanted Teachers for Physics & Chemistry with English Communi cation Skills for Classes VIII to X. Cont: 0861-2344744, 9989010218 [N-878213]

■Wanted Computer Operators. Computer Work. Qlf: Minimum Computer Knowledge. Sal: 6000/- to 10,000/- Any info: 9100358988. Vedayapalem (Nellore). [NA-7183]

■Wanted Data Entry Operators. Time: 9.00 AM to 6.00 PM. Typing Speed 30 WPM. Salary: 6,250/-. Contact: 9573301139, 82971 79233. [NA-6855]

■Wanted Marketing Executive for a Reputed Courier Compeny in Nellore. Qlf: Degree - Motor Bike Compalsory Contact: 98667 70665. [NA-21]

■Gutha Constructions Pvt.Ltd. Requires CIVIL Engineers. Qlf: Diplomoor B.Tech. Email: gcp itd 2010@gmail.com ::Cont:85003 86978. [NA-063]

■ Wanted Female Telecallers, Receptionists, Sales Executives, Advisors. Q :Degree, Min. 2 yrs Relevant Experience. ✆ 99085 42222 [B-1207]

■Wanted Customer Relation Officer (Female) & Marketing Executives (Male). Qlf: Inter above, Opp. Nippo, Nlr. 9000144918, 7702027498 [NA-1215]

■Wanted Faculties for MS Office, DTP, Tally, C & C++, DOTNET, Testing & All Engineering Topics. Contact with Resume: CAT Computer Point, Near VRC. 2306523, 6452904. [NA-051]

■కోవూరున్యూలైఫ్ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేయుటకు 40సం॥లలోపు క్రిష్టియన్ స్త్రీ/పు కావలెను. స్త్రీ. నర్సింగ్,పు.పాస్టర్ గా అనుభవం గల వారికి ప్రాధాన్యత. 95023 53987, 94919 23010. [N-878383]

■ఆసియా కస్టమ్స్ – సెల్ యాక్సరీస్ షాప్ నందు పనిచేయుటకు కంప్యూటర్‌లో అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను. మంచి జీతం. సీకో టీ సెంటర్, ట్రంకు రోడ్డు, నెల్లూరు. 9347110899 [NA-060]

■Govt Product Work పని చేయుటకు Data Entry Operators కావలెను. జీతం : 7000/– సంప్ర: 91218 97315. [N-878169]

■కాపు వీధిలో గల లేడీస్ టైలర్స్ షాప్ నందు పనిచేయుటకు లేడి టైలర్ కావలెను. వివరాలకు సంప్రదించండి: 9441993185. [N-878385]

■చెన్నై, హైదరాబాద్‌లో డ్రైవింగ్ అనుభవం ఉన్న కారు డ్రైవర్ కావలెను. నెల్లూరు టౌన్ వారికి ప్రాధాన్యత. సంప్రదించండి: 98666 11832. [NA-7204]

■లేడీస్ వర్క్ చేయడంలో అనుభవజ్ఞులైన కట్టింగ్ మాస్టర్ మరియు టైలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్: 9494700713, 8639182541. [N-847543]

■ప్రముఖ బ్యాంకింగ్ కో-ఆపరేటు సొసైటీ నందు పనిచేయుటకు ఏజెంట్స్ కావలెను. అనుభవము కల్గిన LIC,Bank,పోస్టల్ ఏజంట్స్‌కు ప్రాధాన్యత. సంప్ర:99855 61323. [N-878229]

■HDFC బ్యాంక్ ఆథరైజ్డ్ ఏజెన్సీ అయిన SSV Associates నందు పర్సనల్ బిజినెస్ లోన్స్ కొరకు టెలీకాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 8340900666 [N-878247]

■గ్రీన్ చిల్లి ఫ్యామిలీ రెస్టారెంట్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు అపోలో హాస్పిటల్ దగ్గర, హోటల్ నందు పనిచేయుటకు అనుభవంకల్గిన వెయిటర్స్ కావలెను. సంప్ర: 99080 50805, 94907 64443. [N-878248]

■నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు. గవర్నమెంట్ గుర్తింపు పొందిన సంస్థ నందు పర్మనెంట్ జాబ్స్ కలవు. 7th to Any Degree Pass / Fail అభ్యర్థులు కావలెను. 7995646394. [N-878169]

■ఫహీమ్ బాడి బిల్డింగ్ వర్క్‌షాపు (కరీంబాయ్) లో పని చేయుటకు వెల్డర్ & హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైనజీతం. డైలీ అలవెన్స్ ఇవ్వబడును. సంప్రదించండి : 98662 39894. [N-878175]

■కాలేజీ క్యాంటీన్‌లో క్లీనింగ్‌పై పనులకు ఏ బాదరబందీలేని ఆడవాళ్లు లేక భార్యభర్తలు కావలెను. ఫ్రీ రూం. ఫ్రీ భోజనము, జీతం: ఒకరికి 3500 సం॥ రాజేంద్ర : 81213 32070. [N-878308]

■రిలయన్స్ కమ్యునికేషన్‌కు సేల్స్ & సర్వీస్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. రామలింగాపురం, నెల్లూరు. వివరాలకు సంప్ర : 95051 51257, 79899 69929. [NA-7176]

■బిజినెస్ ఏజెంట్స్ : అందంగా, ఆకర్షణీయంగా E/T మాట్లాడే M/Fఏజెంట్స్-10,టెలీకాలర్స్-2, టీమ్ లీడర్స్-2, అర్జెంట్‌గా కావలెను. జీతం: 7000 to 10,000/– సెల్: 83676 93824. [NA-7177]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత : 10th జీతం: 10000+ పెట్రోల్ అలవెన్సు. సెల్: 98660 10664. [NA-7192]

■మాఫైనాన్స్‌ఆఫీసు కావలి,కలిగిరి,వింజమూరు, కోట పరిసర ప్రాంతాలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. వివరాలకు సంప్ర: 76808 80218, 91006 00558. [NA-6857]

■నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో ప్రముఖ షాప్ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి: 9494752811. [NA-7136]

■డ్రైవర్లు, హెల్పర్లు నెల్లూరుటౌన్‌లో ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు పని చేయుటకు కావలెను. జీతం : 8000 to 10000 రూం+ భోజనం ఫ్రీ. 96186 10203, 81439 75773. [NA-7191]

■నెల్లూరు ప్రముఖ టైల్స్ షోరూమ్ నందు పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. అర్హత: 10th / Inter / Degree. సంప్రదించండి: 9440278770. [NA-16]

■టెక్స్‌టైల్స్ మరియు రెడిమేడ్ షోరూంలో పనిచేయుటకు లేడీస్ మరియు జెంట్స్, అనుభవం కల్గిన HR కావలెను. సంప్రదించండి: సెల్ : 80745 61247. [NA-6996]

■రెడిమేడ్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, హెల్పర్స్, బాయ్స్, బిల్లింగ్ చేయుటకు లేడీస్ కావలెను. సంప్రదించండి: సెల్: 7306084086, 7893935007. [NA-7008]

■లేడీ డాన్స్‌మాస్టర్ కావలెను. ఇద్దరు పిల్లలకు నెల్లూరు వేదాయిపాళెంలోని ఇంటి వద్ద క్లాసికల్ & వెస్ట్రన్ డాన్స్ నేర్పించగలవారు. సంప్రదించండి: 96522 33281. [NA-6859]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి యువకులు కావలెను. జీతం + కమీషన్ అర్హత : ఇంటర్, ఏదైనా డిగ్రీ. సంప్ర: 94940 47169. [NA-7196]

■ముత్తుకూరు స్రవంతి హోటల్‌లో పనిచేయుటకు సప్లయిర్లు, రూం సర్వీస్ బాయ్స్ కావలెను. భోజనం, రూం ఉచితం సంప్ర: 0861-2377267, 94903 19998. [NA-1246]

■మంచి వాక్చాతుర్యం కంప్యూటర్ నాలెడ్జి కలిగిన లేడీ రిసెప్షనిస్ట్ మరియు లేడీ ఆఫీస్ ఇన్‌ఛార్జి కావలెను. సంప్ర : wimse, nlr, Cell: 90300 30126. [NA-7212]

■శ్రీవినాయకలాడ్జి ఎ/సి పప్పులవీధి,స్టోన్ హౌస్ పేట, నందుపని చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. జీతం: 6000/– వయస్సు : 18 సం॥ to 40 సం॥ లోపు. సెల్: 96520 10000. [NA-7203]

■నెల్లూరు యురేకాఫోర్స్ నందు పని చేయుటకు 2 వీలర్స్ కలిగిన టెక్నీషియన్స్ & లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 99851 34766, 96033 59207. [NA-062]

■ఆటో డ్రైవర్స్, సేల్స్‌మెన్ : నెల్లూరు బ్రిటానియా బిస్కెట్ ఏజన్సీకి కావలెను. అనుభవం ఉన్న, స్థానికులకు ప్రాధాన్యత. సంప్ర: 94405 37080, 99663 00916. [NA-463]

■మా కంపెనీలో మేనేజర్స్‌గా పనిచేయుటకు స్త్రీ/పు॥ కావలెను. అః10th-డిగ్రీ, వః 26సం॥ లోపు, ట్రై-లో ఆకర్షణీయమైన జీతంతో పర్మినెంట్ జాబ్, వసతి కలదు. సంప్రః 73863 81737, 70364 41063 [G-597420]

■SSN డిఫెన్స్ అకాడమి & SSN ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు MBA / B.Tech M/F కావలెను. నెల్లూరు లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 70361 51185, 99515 88535 [O-595434]

■ ప్రముఖ DLSP (R) సంస్థలో పర్మినెంటుగా Job చేయుటకు 7,10, ఇంటర్, డిగ్రీ, డిప్లమా చదివిన 18-24 సం॥లోపు యువకులు కావలెను. నోఫీజు, రూంఫ్రీ ✆ 9553527209. [T-863176]

■ Shara కంపెనీ నెల్లూరులో కొత్తగా ప్రారంభించే బ్రాంచ్‌ల్లో వ:18-26 సం., అ:10-డిగ్రీ P/F చదివిన యువతీ యువకులకు జాబ్స్ కలవు. Income : 7000-15000/- నో ఫీజు, రూం ఫ్రీ. 8179527377. [T-863183]

■తిరుపతిలోని Fitness Instituteలోయోగాట్రైనర్‌గాపనిచేయుటకుఅర్హత,అనుభవంకల్గినలేడియోగా ట్రైనర్ కావలెను.వ:18-40సం. భోజనం, వసతి కల్పించబడును.స్త్రీలకుమాత్రమే.9515686264. [T-2678]

■ తిరుపతి నారాయణాద్రి హాస్పటల్ నందు పనిచేయుటకు HR Exe,IP Billing Exe, Telecaller,ఎలక్ట్రీషియన్స్,ప్లంబర్లు కావలెను. సంప్రదించండి: 70329 97522. [P- 2631]

■ట్రాక్టర్‌నడుపగలఅనుభవంకలిగినరైతుకుటుంబం నెల్లూరు జిల్లా, కావలి మండలం చిన్నలూరి గ్రామం దూబగుంటలో వ్యవసాయం చేయుటకు కావలెను. వసతి+మంచి జీతం. 9866639387 [G-617261]

■మంజునాధ బయోప్లాంటెక్స్ వారి, మల్‌బార్, వేప, ఎర్రచందనం, శ్రీ గంధం మొక్కల ఆర్డర్స్ బుక్ చేయుటకు ఏజంట్ కావలెను. మలబార్, వేపపై అధిక ఆదాయం వస్తుంది. 99084 12669 [G-617256]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ HYD 5Star Hotelsలో ఫిలింయాక్టర్ & VIP పార్టికి క్యాటరింగ్ బాయ్స్, హె॥కా॥. వ॥ 18- 30 రూం +మీల్స్‌ఫ్రీ,జీ:12-14,500.సాత్విక(ఎ)ప్రైజెస్,రె॥మె॥ బజార్,సి॥బాద్ .8187842675/7702136573 [H-691553]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]

■DTH-Hub లో పని చేయుటకు టెక్నీషియన్ జీతం : (10 నుండి 12 వేలు) టెలీకాలర్స్ (జీతం 5 నుండి 8 వేలు) కావలెను. విజయమహల్ గేట్ బాక్స్‌టైప్ బ్రిడ్జి దగ్గర మారుతి సర్వీస్ స్టేషన్ ఎదురుగా నెల్లూరు. సంప్ర: 99894 95688. [NA-20]

■మా హాస్పిటల్ మెడికల్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం గల ఫార్మసిస్ట్ (పురుషుడు) కావలెను. ఆసక్తి గలవారు సంప్ర: మోడరన్ స్కిన్ & కాస్మటాలజి క్లినిక్, సండేమార్కెట్ దగ్గర, నెల్లూరు. సంప్ర : 0861-2320628. [NA-100]

■నెల్లూరు ప్రకాశ్ నగర్‌లో పనిచేయుటకు 35సం॥ల లోపు వయస్సు గల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంట మనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ, ఆర్యవైశ్యులు మాత్రమే. 99495 56556. [NA-102]

■నెల్లూరు Dr. Uttham Hotel నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ (Evng & Night Shift), Waiters (Bar & Restaurant), Chinese & Pantry Cook, AC & Refrigerator Technician త్వరగా కావలెను. భోజనం & రూం వసతి కలదు. వివరాలకు సంప్రదించండి: 9246423401, 7660092018. [N-614688]

CONSULTANCY

■మీ సంస్థలకు కావలసిన అన్ని రకాల మ్యాన్ పవర్,సెక్యూరిటీ గార్డ్స్ కావాలన్నా/ మీ అర్హతలకు తగిన ఎటువంటి జాబ్స్ కావాలన్నా సంప్ర: ఇన్‌టెల్ జాబ్‌కన్సల్టెన్సీ, VRC, NLR.94927 37681. [N-878224]

■ఐటి,అన్ని ట్రేడ్‌ల వారికి చెన్నై, Hydలలో జాబ్స్ - 10k , నర్సింగ్, బిటెక్, MBA, MCA వారికి చెన్నై, Hyd, కువైట్‌లో జాబ్స్ 8th to డిగ్రీ వారికి లోకల్ జాబ్స్ వసుంధర సర్వీసెస్ 83746 99751. [N-878305]

వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించండి

- బలవంతపు వసూళ్లు చేయొద్దు
- నగర ఇన్‌చార్జ్ డీఎస్పీ బాలసుందరరావు

నెల్లూరు సిటీ : ఈ నెల 25న వినాయక చవితిని పురస్కరించుకుని విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు నిబంధనలను పాటించాలని నగర ఇన్‌చార్జ్ డీఎస్పీ బాలసుందరం శనివారం ప్రకటనలో తెలిపారు. విగ్రహ ఏర్పాటు నుంచి నిమజ్జనం చేసే వరకు నిర్వాహకులదే బాధ్యత అన్నారు. విగ్రహం నిమజ్జనం తేదీ, రూటు, నిమజ్జన ప్రదేశాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ట్రాన్స్‌కో నుంచి తప్పని సరిగా పవర్ కనెక్షన్ తీసుకోవాలన్నారు. బలవంతపు వసూళ్లు చేయకూడదన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్లపై షామియానాలు, డెకరేషన్‌లు చేసుకోవాలని సూచించా. సౌండ్ స్పీకర్లు పెట్టకుండా చూసుకోవాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత అన్ని కార్యక్రమాలు ముగించుకోవాలన్నారు. విగ్రహాలు సందర్శించే మహిళలు బంగారు నగలను కనపడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసులు నిఘా కూడా ఉంటుందని తెలిపారు. అల్లరి మూకలు, ఆకతాయిలు ఈవిటీజింగ్ జరగకుండా పోలీసులు, కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో ఊరేగింపులో మద్యం సేవించకుండా పాల్గొనాలన్నారు. విగ్రహాల వద్ద భక్తికి సంబంధించిన పాటలు, హిందూ సంప్రదాయ నృత్యాలు మాత్రమే పోలీసులు అనుమతి ఇస్తారని తెలిపారు. విగ్రహాల వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలి. వాటిని రాత్రి, పగలు గస్తీ తిరుగుతున్న పోలీసులు ప్రతి రోజు పాయింట్ పుస్తకాల్లో సంతకాలు చేస్తారన్నారు.

స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీలు



ఎన్‌సీసీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు


నెల్లూరు రూరల్ : నగరంలోని రంగనాయకులపేటలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో 10(అ) నావల్ యూనిట్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ వార్షిక శిబిరంలో శనివారం విద్యార్థులకు స్వచ్ఛభారత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. స్కూల్ పరసరాలను శుభ్రం చేశారు. ఎన్‌సీసీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఏకే వర్మ, మయాంక్ పస్‌బోలా, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్స్ సురేష్, ప్రభాకర్, జయకుమార్, దేవరాజు, జగన్నాథరావు, ఖాదర్‌బాషా, నరేంద్రబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘ఫెలోషిప్’కి డాక్టర్ శ్రీనివాసరాజు ఎంపిక



నెల్లూరు (బారకాసు) : ‘అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ’ నెల్లూరు కిమ్స్(బొల్లినేని) హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ చీఫ్ ఇన్వర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సీఎస్ శ్రీనివాసరాజుని ‘ఫెలోషిప్’ అవార్డుకు ఎంపిక చేసింది. ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి ‘ఫెలో ఆఫ్ ది అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీలో సభ్యుడిగా గుర్తించారు. 2018 మార్చి 12న ఓర్లాండో-ఎఫ్‌ఎల్ పట్టణంలో జరిగే 67వ వార్షిక సైంటిఫిక్ సదస్సులో డాక్టర్ శ్రీనివాసరాజుకి ‘ఫెలోషిప్’ను ప్రదానం చేయనున్నారు. డాక్టర్ శ్రీనివాసరాజుకు అరుదైన గౌరవం దక్కడంపై కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం తరపున డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు అభినందించారు.

వేడుకగా శ్రీకృష్ణ గరుడోత్సవ



నెల్లూరు (బృందావనం) : శ్రీకృష్ణజయంతి వసంత నవాహ్నిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాజేంద్రనగర్‌లోని శ్రీమురళీకృష్ణ దేవస్థానంలో గరుడసేవ నగరోత్సవం శనివారం రాత్రి వేడుకగా జరిగింది. స్వామివారు సర్వాలంకార శోభితంగా గరుడ వాహనంపై కొలువుదీరి భక్తులకు నేత్రపర్వంగా దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, విద్యుద్దీపాలంకరణలు, బాణసంచా వెలుగులు నడుమ నగరోత్సవం వైభవంగా సాగింది. స్వామివారికి భక్తులు హారతి కర్పూరాలతో, ఫలపుష్పాలతో, కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి ‘రుక్మిణి అపహరణం’ అలంకరణ జరిగింది. అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తులు విశేషంగా హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న మేయర్ అబ్దుల్ అజీజ్, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్

నెల్లూరు (మినీబైపాస్) : నగరంలోని 37వ డివిజన్ పరిధి క్రాంతినగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆ డివిజన్ కార్పొరేటర్, వైఎస్సార్‌సీపీ నేత బొబ్బల శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి నగర మేయర్ అబ్దుల్ అజీజ్ శనివారం భూమి పూజ చేశారు. బొబ్బల మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గ ప్రజలకు ఒక కమ్యూనిటీ హాలు నిర్మించాలని లక్ష్యంగా ఉందన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగర మేయర్ అబ్దుల్‌అజీజ్ సహకారంతో రూ.45 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజను చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. మేయర్ అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ క్రాంతినగర్‌లో నిరుపయోగంగా ఉన్న సామూహిక టాయిలెట్ల నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి రూ.45 లక్షలతో 250 మందికి సరిపడా అన్ని వసతులతో కూడిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ భవనాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. నగరంలో రూ.2 కోట్లతో పలు అభివృద్ధి పనులు. రూ.35 లక్షలతో రెండు పార్కులను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక మహిళలు అపరిశుద్ధ్య సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే పరిష్కరిస్తానని మేయర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేశ్వరరెడ్డి, దొడ్డపనేని రాజానాయుడు, టీడీపీ జిల్లా నిర్వాహక కార్యదర్శి నన్నేసాహేబ్, నుడా డైరెక్టర్ ఖాజావలి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డాక్టర్ సత్తార్, షంషుద్దీన్, జాకీర్, మౌలానా, సూరిబాబు పాల్గొన్నారు.

శ్రీవైజయంతిలో ఎల్‌జీ కిడ్స్ ఫెస్ట్



ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

నెల్లూరు (వేదాయపాళెం) : నగరంలోని దర్గామిట్ట శ్రీవైజయంతి షాపింగ్‌మాల్ ఎల్‌జీ కంపెనీ, శ్రీ వైజయంతి సంయుక్తంగా కిడ్స్ ఫెస్ట్ శనివారం నిర్వహించినట్లు షాపింగ్‌మాల్ అధినేతలు ఎల్.నిరంజన్‌రెడ్డి, ఎల్‌టీ రామిరెడ్డి తెలిపారు. నగరంలోని స్వామిదాస్, రెయిన్‌బో, సాయి మిలినీయం స్కూల్స్ నుంచి చిన్న పిల్లలకు డ్రాయింగ్, కలరింగ్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో శ్రీసాయి మిలినీయం స్కూల్‌కు చెందిన విద్యార్థిని శ్రీసాన్వి మొదటి బహుమతి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు త్వరలో జ్ఞాపికలు అందజేయనున్నట్లు తెలిపారు. ఎల్‌జీ కంపెనీ మేనేజర్ మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ ప్రమాదంలో గాయపడిన బాలుడు మృతి



నెల్లూరు సిటీ : లైసెన్స్ కూడా లేని బాలుడు స్కూటీని నడుపుతూ మినీబైపాస్ రోడ్డులో ప్రమాదశాత్తు ఫ్లాట్‌ఫాంకు తల తగిలి తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. నగరంలోని శెట్టిగుంట రోడ్డులోని బట్టివాళ్ల వీధిలో పుచ్చకాయల సుధాకర్, భార్య వినీల దంపతులకు కుమారుడు తేజేష్ (16), కుమార్తె లహరి ఉన్నాడు. తేజేష్ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తేజేష్ తండ్రి సుధాకర్ చైనాలో మెరైన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. తల్లి వినీల స్కూటీ న డుపుతూ ప్రమాదానికి గురై కొన్ని రోజు లుగా చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొం దుతుంది. అప్పటి నుంచి తేజేష్ తన పెదనాన్న వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఇంట్లో స్కూటీ తాళాలు తీసుకుని సరదాగా నడపాలని బయటకు వచ్చాడు. శెట్టిగుంటరోడ్డు నుంచి మినీబైపాస్‌రోడ్డులోని సాయిబాబా మందిరం వైపు స్కూటీలో తేజేష్ వెళుతున్నాడు. వేగంగా స్కూటీని తోలడంతో అదుపు చేయలేక తేజేష్ కిందపడ్డాడు. దీంతో డివైడర్ తలకు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. అటుగా వెళ్తున్న వాహనదారులు తేజేష్‌ను ఓ ప్రవేట్ హాస్పిటల్‌కు తరలించారు చికిత్స పొందుతున్న తేజేష్ శనివారం సాయంత్రం మృతి చెందాడు. ట్రాఫిక్ ఎస్ఐ వీవీ రమణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రదోష కాల ఉత్సవం

నెల్లూరు (బృందావనం) : భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామివారి ఆలయంలో ప్రదోషకాల ఉత్సవం (త్రయోదశి) భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేషమైన ప్రదోషకాలంలో కోరికలు నెరవేరాలని వేడుకుంటూ సంప్రదా యబద్ధంగా తొలుత నందీశ్వరుడికి, ఆ తర్వాత మూలస్థానేశ్వరుడి కి ఆలయ అర్చకులు విశేష పూజలు, అభిషేకాలు చేశారు. చిన్న వెండి నంది సేవపై మూలస్థానేశ్వరుడికి రాత్రి ప్రాకారోత్సవం వైభవంగా నిర్వహించారు.

రజకులకు రక్షణ చట్టం ఏర్పాటు డిమాండ్



మాట్లాడుతున్న భాస్కరయ్య

నెల్లూరు (సెంట్రల్) : రాష్ట్రంలోని రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రజకులు సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నారన్నారు. ప్రధానంగా మారుతున్న కాలానుగుణంగా రజకులు చేసుకునే వృత్తి కూడా రోజురోజుకు తగ్గిపోతుందన్నారు. వారి జీవన పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం బీసీలకు లక్షల్లో రుణాలు ఇస్తామని చెబుతున్న మాటలు నీటిమీద రాతలుగా మిగిలిపోతున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, చదలవాడ రమణయ్య, ఆలూరు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటించాలి

- సీనియర్ డీఈఈ వరప్రసాద్

నెల్లూరు (సెంట్రల్) : రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు స్వచ్ఛత పాటించాలని రైల్వే సీనియర్ డీఈఈ వరప్రసాద్ సూచించారు. నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌లో పలువురు అధికారులతో కలిసి స్వచ్ఛభారత్, స్వచ్ఛ రైల్వే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ రైల్వే అధికారులు రైల్వేస్టేషన్లను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. ప్రయాణికులు కూడా అధికారులకు సహకరించి రైల్వేను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలన్నారు. రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఎస్ ఆంథోనిజయరాజ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ వితరణ



నిత్యావసర సామగ్రిని అందచేస్తున్న దృశ్యం

నెల్లూరు (బృందావనం) : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఉన్న విశ్వభారతి అంధుల పాఠశాల (దివ్యాంగుల పాఠశాల)కు నిత్యావసర సామగ్రిని అందజేశారు. ఆ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎం.సునీల్‌కుమార్, కోశాధికారి నాగేంద్రకుమార్, పాఠశాల నిర్వాహకురాలు పోరెడ్డి రోశమ్మ సభ్యులు పాల్గొన్నారు.

క్రియా యోగసాధనతో ఆరోగ్యం, ఆనందం



ఉపన్యసిస్తున్న కేవీఎల్ కాంతారావు

నెల్లూరు (బృందావనం) : నిత్యజీవితంలో క్రియా యోగసాధనతో మానసిక ప్రశాంతత, శారీరక ఉల్లాసం, ఆధ్యాత్మిక చింతన కలుగుతుందని ఒడిషా రాష్ట్రం కటక్‌లోని ప్రజ్ఞానమిషన్ ఆశ్రమ యోగా చార్య కేవీ కాంతారావు అన్నారు. ఒక యోగి ఆత్మకథ రచయిత పరమహంస యోగానంద 125వ జయంతి వేడుకల సందర్భంగా నగరంలోని పురమందిరంలో శనివారం రాత్రి క్రియా యోగ సత్సంగాన్ని నిర్వహించారు. క్రియా యోగసాధనతో ఎటువంటి శారీరక మానసిక సమస్యలు దరిచేరవని వివరించారు. ప్రజ్ఞాన మిషన్ యతీవర్యులు దివ్యస్వరూపానందస్వామి ఉపన్యసిస్తూ పరమహంస యోగానంద లోకానికి అందించిన క్రియా యోగసాధన,క్రియాయోగ గురుపరంపరను, ఒనగూరు ఫలితాలను వివరించారు. ప్రజ్ఞాన మిషన్ నెల్లూరుశాఖ నిర్వాహకులు టి.కిరణ్‌కుమార్, మూర్తి పాల్గొన్నారు.

రిక్షా కార్మికుడికి తీవ్రగాయాలు

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : రిక్షా అదుపు తప్పి కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంకటేశ్వరపురం భగత్‌సింగ్‌కాలనీ చెందిన ఓ రిక్షా కార్మికుడు శనివారం రాత్రి ఇంటికి వెళ్తుండగా జనార్దన్‌రెడ్డికాలనీ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్ తప్పించబోయి బోల్తాపడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు 108కు సమాచారం అందించడంతో వారు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
   1) గుర్రం 2) ఆవు
   3) ఏనుగు 4) మేక
2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
   1) విప్రవినోదులు
   2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
   4) రత్నిన్‌లు
3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
   1) తాడిపత్రి (అనంతపురం)
   2) ఒంటిమిట్ట (కడప)
   3) గూడూరు (నెల్లూరు)
   4) పానగల్లు (నల్లగొండ)
4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
   1) శతపథ బ్రాహ్మణం
   2) ఐతరేయ బ్రాహ్మణం
   3) ఛాందోగ్య ఉపనిషత్తు
   4) జైమినీయ ఉపనిషత్తు
5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
   1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
   2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
   3) విరూపాక్షాలయం (హంపి)
   4) వీరభద్రాలయం (లేపాక్షి)
6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
   1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
   3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు
7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
   1) బాబర్ 2) హుమాయూన్
   3) అక్బర్ 4) జహంగీర్
8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
   1) అగ్ని 2) ఇంద్రుడు
   3) వరుణుడు 4) బ్రహ్మ
9. ఉర్దూ ఆది కవి ఎవరు?
   1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
   3) జియావుద్దీన్ బరౌనీ
   4) ఖాఫీఖాన్
10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
    1) కోకిల 2) జింక
    3) గుర్రం 4) నెమలి
11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
    1) ఆక్యుపంక్చర్
    2) అల్లోపతి 3) హోమియోపతి
    4) యునాని
12. కింది వాటిలో సరైన జత ఏది?
    1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
    2) మాన్‌సింగ్ – మనకుతుబల
    3) మానన కవి – రాగతరంగిణి
    4) పైవన్నీ సరైనవే
13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
    1) జహంగీర్, మెహరున్నీసా
    2) హుమాయూన్, హమీదాబేగం
    3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
    4) బాజ్ బహదూర్, రూపమతి
14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
    1) అవంతి 2) అంగ
    3) కాశీ 4) కాంభోజ
15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
    1) ఠుమ్రీ 2) యక్షగానం
    3) కవాలీ 4) జావళీ
16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
    1) మథుర 2) వారణాసి
    3) తిరుపతి 4) ఉజ్జయిని
17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
    1) కార్నేలియా సోరాబ్జీ
    2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
    4) సుధారఘునాథన్
18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
    1) నెల్లూరు
    2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
    4) దురాజ్‌పల్లి
19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
    1) సముద్రగుప్తుడు
    2) కౌటిల్యుడు 3) కాళిదాసు
    4) విశాఖదత్తుడు
20. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
    2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
    3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
    4) పైవన్నీ సరైనవే
21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
    1) నర్మద 2) గోమతి
    3) సరయు 4) తపతి
22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
    1) హరియాణా
    2) రాజస్థాన్ 3) బిహార్
    4) గుజరాత్
23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
    1) అలెగ్జాండర్
    2) నియార్కస్ 3) ఏరియన్
    4) సెల్యూకస్ నికేటర్
24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
    1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
    3) కాళేశ్వరం 4) ఆలేరు
25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
    1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
    3) కోతి 4) మేక
26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
    1) మొదటి బుక్కరాయలు
    2) శ్రీకృష్ణ దేవరాయలు
    3) రెండో దేవరాయలు
    4) సాళువ నరసింహరాయలు
27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
    1) జైపూర్ (రాజస్థాన్)
    2) పోచంపల్లి (తెలంగాణ)
    3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
    4) హుబ్లీ (కర్ణాటక)
28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
    1) పుండరీకాక్షుడు
    2) యమునాచార్యులు
    3) రామమిత్రుడు 4) నాదముని
29. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
    2) షేక్ చినమౌలానా – నాదస్వరం
    3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
    4) పైవన్నీ సరైనవే
30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
    1) ఫ్రెంచ్ 2) రష్యన్
    3) జపనీస్ 4) జర్మన్
31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) కూర్గ్ 2) ముల్తాన్
    3) రామేశ్వరం 4) శ్రీనగర్
32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
    1) బింబిసారుడు
    2) బిందుసారుడు 3) అజాత శత్రువు
    4) ఉదయనుడు
33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
    1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
    3) రామానందుడు 4) నింబార్కుడు
34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
    1) పుష్కర్ 2) జైపూర్
    3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్
35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
    1) చామరసు
    2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
    4) కుమార వ్యాసుడు
36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
    1) ఫెరిస్టా 2) ఇబన్ బతూతా
    3) ఆల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ
37. కింది వాటిలో సరైన జత ఏది?
    1) తిగావా – విష్ణు దేవాలయం
    2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
    3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
    4) పైవన్నీ సరైనవే
38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
    1) వైద్యం 2) సంగీతం
    3) సాంకేతికం 4) నృత్యం
39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
    1) సుందరంగా రాయడం
    2) శాసనాల అధ్యయనం
    3) ప్రాచీన లిపి అధ్యయనం
    4) నాణేల అధ్యయనం
40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) సూరత్ (గుజరాత్)
    2) భాగల్పూర్ (బిహార్)
    3) తంజావూరు (తమిళనాడు)
    4) భువనేశ్వర్ (ఒడిశా)
41. 'నలంద' అంటే..?
    1) అమృతాన్నిచ్చేది
    2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
    4) అజ్ఞానాన్ని అణిచివేసేది
42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
    1) బింబిసారుడు
    2) మహా పద్మనందుడు
    3) చంద్రగుప్త మౌర్యుడు
    4) పురుషోత్తముడు
43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) సంతూర్
    2) వయోలిన్ 3) షెహనాయ్
    4) తబలా
44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
    1) కైకాల సత్యనారాయణ
    2) అమితాబ్ బచ్చన్
    3) రేలంగి వెంకట్రామయ్య
    4) కొంగర జగ్గయ్య
45. సరైన జత ఏది?
    1) బైశాఖి – పంజాబ్
    2) ఓనం – కేరళ
    3) దాండియారాస్ – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
    1) శ్రీనగర్ 2) బెంగళూరు
    3) కటక్ 4) లక్నో
47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
    1) కపిలుడు 2) బాదరాయణుడు
    3) జైమిని 4) గౌతముడు
48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
    1) సత్యం, శివం, సుందరం
    2) మీ జీవితం ఆనంద భరితం
    3) మీ సౌధం, ఆకాశంలో
    4) మీరే మా ప్రపంచం
49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
    1) గులాబీ ఆకు
    2) వేప ఆకు 3) మామిడి ఆకు
    4) రావి ఆకు
50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
    1) గోమట్ 2) చరమ
    3) దద్రీక 4) అధివస
51. డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
    1) భరతనాట్యం
    2) కూచిపూడి 3) కథక్
    4) ఒడిస్సీ
52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
    1) పూష 2) ఇంద్ర
    3) వరుణ 4) సోముడు
53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
    1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
    3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్
54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
    1) ఫ్రాన్సిస్ జేవియర్
    2) సెయింట్ థామస్
    3) ఇట్నీషియేస్ లయోలా
    4) మార్టిన్ లూథర్
55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
    1) సారానాథ్ స్థూపం
    2) దశావతార దేవాలయం
    3) పాటలీపుత్రం
    4) నలంద విశ్వవిద్యాలయం
56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
    1) వశిష్టుడు 2) భరద్వాజ
    3) వామదేవుడు 4) అత్రి
57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
    1) నెమలి 2) చిలుక
    3) పావురం 4) హంస
58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) వీణ 2) సరోద్
    3) నాదస్వరం 4) తబలా
59. కింది వాటిలో సరైన జత ఏది?
    1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
    2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
    3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
    4) పైవన్నీ సరైనవే
60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం ఏది?
    1) చిదంబర స్టేడియం
    2) చినస్వామి స్టేడియం
    3) వాంఖడే స్టేడియం
    4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(½)} + (9)^{(½)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18 d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25 d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728 c) 16728 d) 14728 e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12 d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620 d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March c) April d) January e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March
   b) March, April
   c) April, May
   d) January, February
   e) None of these



IBPS RRB Special
Quantitative Aptitude

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three c) Two d) Four e) None
10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
   a) 8 % b) 10% c) 15% d) 18% e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
   a) 2005 b) 2006 c) 2008 d) 2009 e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
   a) 150% b) 250% c) 450% d) 350% e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
   a) 32% b) 37% c) 42% d) 46% e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
   a) 400 b) 1600 c) 1800 d) 900 e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
   a) 7 : 8 b) 8 : 5 c) 5 : 8 d) 7 : 9 e) None of these


Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.


There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
   a) 204 b) 180 c) 193 d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
   a) 5 b) 8 c) 13 d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
   a) 221 b) 223 c) 227 d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
   a) 455 b) 465 c) 475 d) 485 e) 500
20. What is the number of students who like at least two drinks?
   a) 232 b) 234 c) 236 d) 238 e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
   a) 8.30 a.m. b) 8.30 p.m. c) 10.20 a.m. d) 10.20 p.m. e) None of these

Key & Solutions

1. $8^{½} + 9^{½} = ?^3 + \sqrt{8} - 340$
   3 + 340 = $?^3$
   343 = $?^3$
   ? = 7 **Ans: a**
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   156 + ? + 26 = 252
   ? = 70 **Ans: d**
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   324 × 6 + 1849 × 7.5 = ?
   ? = 15811 ≅ 15810 **Ans: a**
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   ∴ ? = 8–5 ⇒ 3 **Ans: b**
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   8 × 86 = ? + 181
   688 = 181 + ?
   ? = 507 ≅ 505 **Ans: b**
6. In April:
   $= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ **Ans: c**
7. For Only 'D' continuous increment available. **Ans: c**
8. In January & February, kid's garments production is equal. **Ans: d**
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 **Ans: a**
10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
   = 11.11% **Ans: e**
11. In 2005,
   Difference = 250 – 200 = 50
   In 2006,
   Difference = 250 – 150 = 100
   In 2007,
   Difference = 400 – 100 = 300
   In 2008,
   Difference = 350 – 200 = 150
   In 2009,
   Difference = 400 – 300 = 100
   In 2010,
   Difference = 500 – 250 = 250 **Ans: c**
12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$ **Ans: b**
13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
   ≅ 32% **Ans: a**
14. Required average
   $= \frac{200+250+100+350+400+500}{6}$
   $= \frac{1800}{6} = 300$ **Ans: e**
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
   7 : 8 **Ans: a**
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
   Total students ⇒ 100%
   $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



   No. of students who only like milk = 191 **Ans: d**
17. Students who only like tea and cold drink = 5 **Ans: a**
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 **Ans: b**
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 **Ans: b**
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 **Ans: c**
21. 

   Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
   ∴ Remaining distance = 30 km
   time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
   = 20 min
   ∴ They meet at 10:20 a.m. **Ans: c**

దారి చూపండి




ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ష్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T




మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది




గుర్తించండి



పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి



హనుమంతుడిపై వెంకయ్యస్వామి విహారం

గొలగమూడి (వెంకటాచలం): వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం హనుమంత వాహనంపై వెంకయ్యస్వామి ఆశీనులై గొలగమూడి వీధుల్లో విహరించారు. ముందుగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ ప్రాంగణం వద్ద గుమ్మడికాయ దిష్టితీసి హనుమంత వాహన సేవను ప్రారంభించారు. పూలతో శోభాయమానంగా అలంకరించిన హనుమంతుడి వాహనంపై స్వామివారు ఆశీనులై భక్తులను అభయప్రదాతగా ఆశ్వీరదించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, విద్యార్థుల కోలాట ప్రదర్శన మధ్య స్వామివారి ఊరేగింపు కనుల పండువగా సాగింది. స్వామివారి గ్రామోత్సవం ముందు తెనాలి బ్యాండ్ వారి భక్తి సంగీత కార్యక్రమం భక్తులను అలరించింది. ఈ గ్రామోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు గొలగమూడికి వచ్చారు. హనుమంత సేవకు ఇందుకూరుపేటకు చెందిన సూదలగుంట నాగార్జునరావు, ప్రేమలత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

నేత్ర పర్వంగా చంద్రప్రభ వాహనసేవ

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 9 గంటలకు చంద్రప్రభ వాహనసేవ నిర్వహించారు. పూలు, విద్యుద్దీపాలతో అలంకరించిన చంద్రప్రభ వాహనంపై వెంకయ్యస్వామి వారిని ఆశీనులను చేసి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పోటీ పడ్డారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు ప్రదర్శించారు. చంద్రప్రభ వాహన సేవకు ఆల్తూరి ఆదినారాయణరెడ్డి, సులోచనమ్మ దంపతులు, ఆల్లూరి గిరీష్‌రెడ్డి, లత దంపతులు, ఆల్తూరి మహేష్‌రెడ్డి, రాధిక దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఉత్సవాలను ఆశ్రమ పరిపాలనాధికారి పి.బాలసుబ్రహ్మణ్య పర్యవేక్షించారు.

ఉత్సవాల్లో నేడు

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం చినశేష వాహన సేవ, రాత్రి హంసవాహన సేవలు నిర్వహించనున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



హనుమంత వాహనంపై వెంకయ్యస్వామి

● నెల్లూరు(పొగతోట): సంక్షేమ రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఈ నెల 21 నుంచి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు నగర మేయర్ అబ్దుల్‌అజీజ్ శనివారం తెలిపారు. 21న ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యర్థులకు, 22న బీసీ, కాపులు 23న ముస్లిం, మైనార్టీలు అభ్యర్థులను బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తారన్నారు.

‘ఉపాధి’ అవినీతిని దాచే యత్నం

- బహిరంగ చర్చా వేదికలో వివరాలు తొక్కిపెట్టిన అధికారులు
- రూ.16.76 కోట్ల పనుల్లో రూ.9.84 కోట్ల అవినీతి
- తేల్చిన సామాజిక తనిఖీ బృందం



చర్చావేదిక వద్ద సామాజిక తనిఖీ బృందం సభ్యులతో వాగ్వాదానికి దిగుతున్న నేతలు

ఉదయగిరి/సీతారామపురం : సీతారామపురం మండల పరిషత్ కేంద్రంలో శనివారం జరిగిన జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీల బహిరంగ చర్చావేదికలో పనుల్లో చోటు చేసుకున్న అవినీతిని విచారణ అధికారులు దాచేసే ప్రయత్నాలు చేశారు. మండలంలో 2016 మార్చి నుంచి 2017 జూన్ వరకు రూ.16.76 కోట్ల మేర ఉపాధి పనులు జరిగాయి. ఈ పనులకు సంబంధించి మండలంలోని 14 పంచాయతీల్లో జరిగిన 25 రకాల ఉపాధి పనులను క్షేత్రస్థాయి పరిశీలన చేసి రూ. 9.84 కోట్ల అవినీతి చోటు చేసుకున్నట్లు వెల్లడించారు. ఉపాధి పనులను కూలీలతో కాకుండా యంత్రాలతో చేయించినట్లుగా గుర్తించారు. గ్రావెల్‌రోడ్లు, కొత్త చెక్ డ్యాంల మరమ్మతులు, బావుల్లో పూడిక తీత, అవెన్యూ ప్లాంటేషన్, ఫాంపాండ్స్, మరుగుదొడ్లు తదితర పనుల్లో భారీగా అవినీతి జరిగినట్లు నిర్ధారించారు. అయితే చర్చావేదికలో వెల్లడిస్తున్న పలు అంశాలపై అక్రమాలకు పాల్పడిన నాయకులు, అధికార పార్టీ నేతలు సోషల్ ఆడిట్ బృందం సభ్యులతో పలుమార్లు వాదనకు దిగారు. సోషల్ ఆడిట్ బృంద సభ్యులను భయభ్రాంతులకు గురిచేసే ప్ర యత్నం చేశారు. ఇదిలా ఉంటే.. అధికార పార్టీ నేతలు పాల్పడిన అవినీతి స్థాయి తగ్గించేందుకు జిల్లా నుంచి వచ్చిన విచారణ అధికారులు బాసటగా నిలిచి ప్రయత్నించడం విశేషం. ఈ వ్యవహారంలో పైస్థాయి అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి పొద్దుపోయే వరకు అయ్యవారిపల్లి, దేవిశెట్టిపల్లి, సీతా రామపురం, దేవమ్మచెరువు, బసినేనిపల్లి, మారంరెడ్డిపల్లి, జయపురం, గుండుపల్లి పంచాయతీలకు సంబంధించి నివేదికలు పూర్తయ్యాయి. మరో ఆరు పంచాయతీల నివేదికలు పూర్తయ్యే సరికి రాత్రి ఒంటి గంటపైగా సమయం పట్టవచ్చని అధికారులు తెలిపారు. మొత్తం ఆడిట్ పూర్తయితే కానీ విచారణ అధికారులు ఏ మేరకు రికవరీకి ఆదేశించారో పూర్తిగా చెప్పలేని పరిస్థితి. మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో రూ. కోట్ల ప్రజాధనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నేతలు, ఉపాధి సిబ్బంది కుమ్మక్కై బొక్కేశారు. జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులురెడ్డి, జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయకుమార్, ఉదయగిరి ఏపీడీ శ్రీహరిరెడ్డి, ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎస్సార్పీ నారాయణరావు పాల్గొన్నారు.

పది శాతమే రికవరీకి ఆదేశిస్తాం

ఏ పంచాయతీలోనైనా ఎన్ని లక్షలు అవినీతి జరిగినా అందులో పది శాతం మాత్రమే రికవరీకి ఆదేశిస్తామని, అంతకుమించి రికవరీ రాయమని, దీనిపై ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని చర్చావేదిక సాక్షిగా విచారణ అధికారి డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాసర్‌రెడ్డి ఉపాధి అక్రమార్కులకు హామీ ఇచ్చారు. పలు పంచాయతీల్లో ఉపాధి పనుల్లో జరిగిన అవినీతిని బహిర్గతం చేస్తున్న సామాజిక బృందం సభ్యులపై అక్రమాలకు పాల్పడిన నేతలు వాగ్వాదానికి దిగుతున్న తరుణంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | ఆదివారం | ఆగస్టు | 20 | 2017
సాక్షి



గూడ్స్ షెడ్ జీవితం

కోవూరులో హమాలీల జీవితం ఉదయం ఏడున్నరకు ప్రారంభమవుతుంది. ఎరువులు, బియ్యం, పంచదార ఎగుమతి, దిగుమతులు ఇక్కడ జరుగుతాయి. గూడ్స్ నుంచి బస్తాలు దిగుమతి చేయడం, ఎగుమతి చేయడం యంత్రంలాంటి పరుగుతో చేయాలి. పరుగులో పట్టు తప్పవచ్చు. క్వింటాల్ బరువున్న బస్తాను భుజానకెత్తుకొని.. ఊపిరి బిగబట్టి 12 అడుగుల ఎత్తు పైకి మోసుకెళ్లాలి. లారీల్లో సరుకు వేసే సమయంలో చెక్క పగిలి కాళ్లు విరిగిపోవచ్చు. వ్యాగన్లోకి వెళ్లే సమయంలో అదుపుతప్పి పడిపోతే ప్రమాదం సంభవించవచ్చు. వెన్నుపూస జారిపోయే ప్రమాదం ఉంటుంది. 42 బాక్స్‌ల గూడ్స్‌లో తొమ్మిది గంటల వ్యవధిలో 52,500 బస్తాలను లోడింగ్ చేయాలి. 58 బాక్స్‌ల జంబో వ్యాగన్లో అయితే 10 గంటల వ్యవధిలో 72 వేల బస్తాలను లోడ్ చేయాలి. ఈ క్రమంలో ఎముకలు విరిగిపోతాయి. తాగడానికి సురక్షిత నీరు.. రాత్రి వేళ పూర్తిస్థాయి వెలుగూ ఉండదు. గ్యాస్‌లైట్లతోనే బస్తాలు దించడం, ఎక్కించడం చేయాలి. ఏడాదిలో సగం రోజులు మాత్రమే పని ఉంటుంది. ఇది తప్ప వేరే పని చేయలేని స్థితిలో హమాలీలు ఉంటారు.

ఏసీ గోదాముల్లో ఎంతో కష్టం



మార్కెట్లలో పనిచేయడం ఒక ఎత్తు.. రైస్ మిల్లుల్లో పనిచేయడం మరో ఎత్తు. కానీ ఏసీ గోదాముల్లో పనిచేసే హమాలీల పరిస్థితే వేరే రకంగా ఉంటుంది. నిత్యం వణికించే చలిలో.. బయట వెచ్చటి వాతావరణంలో పనిచేయాలి. వాహనంలో సరుకును ఎక్కించి.. దింపడం సులువు కాదు. బెడ్స్ మాదిరిగా ఉండే ఖానాల్లోకి సరుకును పట్టుకొని ఎక్కాలి. వణికించే శీతల గిడ్డంగిలో సరుకు మోస్తూ కొన్ని సందర్భాల్లో నిరీక్షించాలి. రక్త సరఫరాలో తేడా వస్తే వెంటనే అనారోగ్యం బారినపడే పరిస్థితి ఉంటుంది. 20 ఏళ్ల వయస్సున్న హమాలీలు మాత్రమే ఇక్కడ పనిచేయాలి. పదేళ్లకు మించి ఇలాంటి ఏసీ గోదాముల్లో పనిచేయలేని పరిస్థితి హమాలీలది.

బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో ఇలా..



నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల నుంచి సరుకును దింపుతున్న కూలీలు

ప్రయాణమంటే బ్యాగులు మోసుకెళ్లడానికి అల్లాడిపోతాం. అయితే హమాలీల బతుకంతా బరువులు మోయడానికే అంకితం. లగేజీ మోసేందుకు రూ.20 అడిగితే రూ.10 తీసుకోమని బేరాలాడతాం. వ్యవసాయం గిట్టుబాటు కాని రోజుల్లో గత తరానికి చెందిన మెట్టప్రాంత ప్రజలు ప్రయాణ సదుపాయాలు ఉండే ప్రాంతాల్లో పోర్టర్లుగా స్థిరపడ్డారు. ఆ తరం గడిచిపోయింది. వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రస్తుతం పోర్టర్లు బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో బరువులను మోస్తూ భారంగా బతుకు బండిని నెట్టుకొస్తున్నారు. నాన్నో.. చిన్నాన్నో.. మామో మొత్తమ్మీద బంధువుల వద్ద నుంచి వచ్చిన వారసత్వపు లైసెన్స్ బిళ్ల వారిని లైసెన్స్‌డ్ పోర్టర్‌గా గుర్తింపునిచ్చింది. ఏటా వాటి రెన్యూవల్ మాత్రమే జరుగుతుంటుంది. అంతకు మించి వారికి ఎలాంటి అదనపు సౌకర్యాలు లైసెన్స్ వల్ల వచ్చేదిలేదు. ఉద్యోగుల్లా పీఎఫ్, ఈఎస్ఐ, టీఏ, ఆరోగ్య భద్రత కూడా ఉండదు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, మార్కెట్లలో 24 గంటలు బరువులు మోయడమే వీరి పని. లోడింగ్, అన్‌లోడింగ్‌తో నిరంతరం బిజీగా ఉంటారు. కష్టానికి తగ్గ ఫలితాన్ని పొందకపోయినా పనిమాత్రం ఆగదు. షిఫ్టుల ప్రకారం వీరు పనులు చేస్తుంటారు.







హమాలీ.. నో జాలీ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట):

ధాన్యం బస్తా.. ఉల్లిపాయ మూటలు.. వంకాయ బుట్టలు.. అరటిగెలలు.. పంచదార, బియ్యం, ఎరువులు, చింతపండు, అపరాలు, పండ్లు వంటి వాటిని వాహనం నుంచి కిందికి దింపాలన్నా.. ఎక్కించాలన్నా వెంటనే గుర్తొచ్చేది హమాలీ, జట్టు కార్మికులే. వ్యాపారం, వాణిజ్యం, రవాణాలో ఎగుమతి, దిగుమతులు ఏది చూసినా కనిపించే శ్రమజీవులు వీరే. బరువులు ఎత్తాలన్నా, దింపాలన్నా.. నిత్య బతుకు పోరు సాగించే హమాలీలు ఉండాల్సిందే. గూడ్స్ చక్రాలు కదలాలన్నా, లారీ చక్రాలు రయ్ మని పరుగులు తీయాలన్నా.. హమాలీ అడుగులు వడివడిగా పడాల్సిందే. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది హమాలీలు ఎగుమతి, దిగుమతి కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్నారు. ఇంత కష్టపడ్డా.. సాయంత్రం వేళ ఇంటికి తీసుకెళ్లేది వందల్లోనే ఉం టుంది. పని ఉంటేనే బువ్వ దక్కేది. కీళ్లరిగేలా ముం దుకు సాగితేనే నాలుగు మెతుకులు లోపలికి వెళ్లేది. ఒంట్లో సత్తువ ఉంటేనే జీవన పోరు. నడుం వంగాక, కీళ్ల నొప్పులు కుంగదీశాక హమాలీని పలకరించే వారుండరు. హమాలీలు, జట్టు కూలీలు అసంఘటిత కార్మికులుగా ఉండటమే శాపంగా మారింది. ఆరోగ్య బీమా అన్ని రోగాలకు వర్తించదు. ప్రమాద బీమా సొమ్ము వచ్చేది తనువు చాలిస్తేనే. ప్రభుత్వం వీరి సంక్షేమాన్ని ఏనాడో గాలి కొదిలేసింది. హమాలీల జీవన పోరాటాన్ని ఓసారి పరికిస్తే..

- నిత్యం బతుకు పోరాటం
- పని ఉంటేనే బువ్వ
- నడుం వంగాక చూసేవారేరీ
- అక్కరకు రాని ఆరోగ్య, ప్రమాద బీమా
- కీళ్లనొప్పులు, శ్వాసకోశ వ్యాధులే నజరానా

బీమా ధీమా ఏదీ

ఆరోగ్య బీమా, ప్రమాద బీమా అనేది హమాలీలకు వర్తించడంలేదు. వ్యాపార సంఘాలు దయతలిస్తే ప్రమాదం జరిగితే సాయం అందుతుంది. లేకపోతే రోగం నయమనే విధంగా వీరి జీవనం ఉంది. రోజు వారీ కూలీలుగా ఉండే వీరికి ఆదాయ భద్రత లేదు. ఈఎస్ఐ సౌలభ్యం కలిగిన హమాలీలైనా మోకాలి, కీళ్ల నొప్పులు, మోకాళ్లలో జిగురు ఇంకిపోవడం వంటి సమస్యలకు వైద్య సదుపాయం లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్న బీమా పేరిట హమాలీలకు బీమా ఇస్తున్నా, వారికొచ్చే వ్యాధులకు ఇది అక్కరకు రావడంలేదు. అనారోగ్య కారణాలతో హమాలీ ఎవరైనా కాలం చేస్తే అతనిపై ఆధారపడ్డ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి. అసంఘటిత కార్మికులుగా హమాలీలతో ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి, దీని ద్వారా ప్రయోజనాలను వర్తింపజేయాలని దివంగత సీఎం వైఎస్సార్ యత్నం చేశారు. అయితే అమలుకాకుండానే ఆయన మరణించడంతో ఆశయం కార్యాచరణలోకి రాలేదు.

రోగాల ఉచ్చు

నిత్యం బతుకు పోరుచేసే హమాలీలు పనిచేసే చోట ఉన్న పరిస్థితుల కారణంగా వారిచుట్టూ రోగాల ఉచ్చు బిగుసుకుంటోంది. రైల్వే గూడ్స్ షెడ్లలో పనిచేసే హమాలీలను ప్రధానంగా కీళ్లనొప్పులు పట్టిపీడిస్తుంటాయి. మోకాలి చిప్పల్లో జిగురు ఇంకిపోయి కాలు కదపలేని పరిస్థితి వస్తుంది. బస్తాలు మోసే వారికి భుజాలు అరిగిపోతాయి. కూరగాయల బుట్టలు, బోరువా బస్తాలు మోసే హమాలీలకు మెడ సంబంధిత వ్యాధులు వస్తుంటాయి. 2014 వరకు వంద కిలోల బస్తాలను హమాలీలు మోయాల్సి వచ్చేది. ఆంక్షల నేపథ్యంలో 50 కిలోల బస్తాలు వచ్చాయి. రైస్ మిల్లులు, గూడ్స్ షెడ్ , ఏసీ గోదాముల్లో పనిచేసే హమాలీలకు శ్వాసకోశ వ్యాధులు, ఉబ్బసం, అలర్జీలు వస్తుంటాయి.

ఆదర్శం.. సోషలిజం

బయట ఎక్కడా కనబడని ఐక్యత హమాలీల్లో ఉంటుంది. ముఖ్యంగా పనిని పంచుకోవడంతో పాటు వచ్చిన డబ్బులను పంచుకోవడంలో వీరు అసలైన సమానత్వాన్ని చూపుతారు. విడివిడిగా బరువులను మోస్తే వచ్చిన పైకాన్ని హుండీల్లో వేస్తారు. ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేసిన వారు రాత్రివేళ, రాత్రి నుంచి ఉదయం వరకు పనిచేసిన వారు ఉదయం వేళ హుండీని తీసి లెక్కిస్తారు. ఎంత మంది ఉంటే అంతమంది సమానంగా పంచుకుంటారు. ఆరోగ్యం బాగలేక పోయినా డ్యూటీకి హాజరైతే చాలు వారికి సైతం వాటాను సమానంగా పంచుతారు. ఆ ఒక్క క్షణం వారు పడిన కష్టాన్ని మర్చిపోతారు.

సంపాదన అంతంతమాత్రం



నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో బస్తాలను మోసుకెళ్తున్న కూలీలు

జిల్లాలో దాదాపు ఐదు వేల హమాలీలు, పోర్టర్లు ఉన్నారు. అధిక రద్దీ ఉన్న వేళలు, లోడింగ్, అన్‌లోడింగ్ ఎక్కువగా ఉన్న సమయంలో సగటున ఒక్కో కూలీకి రూ.300 నుంచి రూ.500 వరకు వస్తుంది. నెలకు పోర్టర్ రూ.ఆరు వేల నుంచి రూ.ఏడు వేల వరకు సంపాదించడం చాలా కష్టం. బరువులు మోయడంకంటే ప్రయాణికులు ఈ సత్యం తెలుసుకోకపోవడం హమాలీలకు బాధ కలిగిస్తోంది. ప్రస్తుతం ఉన్న చక్రాల సూట్‌కేసులు, ట్రాలీల వల్ల తమకు డబ్బులు రావడం లేదని హమాలీలు పేర్కొంటున్నారు.

చట్టాలు చట్టు బండలు

ఒక యాజమాన్యం కింద కాకుండా పని ఎక్కడ ఉంటే అక్కడ పనిచేసే హమాలీలు, జట్టు కార్మికులకు కనీస వేతనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేసే విధంగా దేశవ్యాప్తంగా పార్లమెంట్ ద్వారా చట్టం తేవాలని కార్మిక సంఘాల తరపున గతంలో ప్రయత్నాలు జరిగినా, అది కార్యరూపం దాల్చలేదు. మరోవైపు పనిచేసే ప్రాంతంలో హమాలీలు ఎంత మంది ఉన్నా సాయంత్రానికి వచ్చిన సొమ్మును సమానంగా పంచుకొనే శ్రమ సమాన జీవన పద్ధతి ఉండటం వీరికి కాస్త ఊరట. ఒకరు ఎక్కువ బస్తాలు మోసినా, ఒకరు తక్కువ బస్తాలు మోసినా వచ్చిన దాన్ని అందరూ సమానంగా పంచుకొని జట్టు కార్మికులుగా మసలుతుంటారు.

లైసెన్స్ మాత్రమే ఉంది



తాతల తరం నుంచి ఈ వృత్తిలోనే కొనసాగుతున్నాం. లైసెన్స్ గుర్తింపు మాత్రమే ఉంది. ప్రభుత్వం నుంచి మరే సౌకర్యాల్లేవు. పనిచేసిన రోజు డబ్బులు. చాలీచాలని సంపాదనతో కుటుంబాలు గడవడమే కష్టంగా ఉంది. ఏదో ఒక విధంగా ప్రభుత్వం ఆదుకోవాలి. మార్కెట్‌పైనే ఆధారపడ్డ హమాలీలకు గతంలో మాదిరిగా పని ఉండటంలేదు. వ్యాపార వికేంద్రీకరణతో ఇక్కడికి వచ్చే సరుకులు తగ్గాయి. 40 శాతం లోడింగ్, అన్‌లోడింగ్ పడిపోయాయి. గ్యాస్ట్రిక్ వంటి సమస్యతో పాటు నిద్రలేక కొత్తరకం అనారోగ్యం హమాలీలను వెంటాడుతోంది. హమాలీల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. – వెంకటస్వామి, మేస్త్రి

పట్టించుకునేవారు లేరు



24 గంటలు పనిచేసే వారి పూటగడవడం కష్టమవుతోంది. మారుతున్న జీవన విధానంలో వారికి పనులు అంతంతమాత్రంగానే దొరుకుతున్నాయి. కనీసం ఆరోగ్యభద్రతైన కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రమాద, ఆరోగ్య బీమా అందజేయాలి. హమాలీల కుటుంబాల్లోని పిల్లల విద్యావసరాలను తీర్చాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను హమాలీల కోసం ప్రత్యేకంగా వర్తింపజేయాలి. రోగాలబారిన హమాలీలు పడితే ప్రత్యేకంగా వారికి వైద్యసాయం అందించాలి. హమాలీలకు, జట్టు కార్మికులకు కనీస వేతనం అమలుచేసి ఈపీఎఫ్, ఈఎస్ఐను వర్తింపజేయాలి.
– అజయ్‌కుమార్, అధ్యక్షుడు, నెల్లూరు సీఐటీయూ



నెల్లూరులో బస్తాలను మోసుకెళ్తున్న కూలీలు



నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సరుకులను తరలిస్తున్న హమాలీలు